కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
సిద్ధమకరధ్వజ
శరీరములోని అతి కఠినము అణుగ్రంథులకు మందకూడు, అనపానములకు ఉత్తేజాన్ని కలిగించును.
కవిరాజ్ ఎన్ ఎన్. సేన్ & కంపెనీ,
ప్రైవేట్ లిమిటెడ్.
18/1, 19, లోయర్ చిత్పూర్ రోడ్,
కలకత్తా-1.

Regd No M 1118

వంపుటం 49 సంచిక 4

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

బుధవారం 4-4-1962 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

దంతములను శుభ్రపరచి
బుగుళ్లను బలపరచును...
బెంగాల్ కాలిఘాట్ పల్లుపొడి
యూనివర్సల్ కెమికల్ ఇండస్ట్రీస్, మదరాస్-7.

సిరియాలో అధికారం తిరిగి వెనుకటి పౌరప్రభుత్వానికే అప్పగింత

పదభ్రష్టుడైన అధ్యక్షులు కుద్సీకి సేనాధికారులకూ ఒప్పందం

ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో తిరుగుబాటు ఫలితం: 'వారంరోజుల ప్రతిష్టంభన సమాప్తి

కైరో, ఏప్రిల్ 8:

గతవారం తిరుగుబాటు జరిపి అధికారం చేజిక్కించుకొన్న సిరియన్ సైన్యం వెనుకటి పౌరప్రభుత్వానికే అధికారం తిరిగి యిచ్చివేస్తోంది. అధ్యక్ష పదవినుండి తొలగింపబడిన శ్రీ ఎల్. కుద్సీకీ, సిరియా సాయుధదళాలలోని అన్నివర్గాల ప్రతినిధులకు మధ్య ఒప్పందం జరగడంతో సిరియాలో ప్రతిష్టంభన తొలగిపోయింది.

రాజ్యాంగ పరిషత్తు తిరిగి విధి నిర్వహణకు ఉపక్రమిస్తున్నట్లు కూడా వార్తలు అందినవి.

తిరుగుబాటు సైన్యం తమ డిమాండ్లకు పరిష్కారం కనుగొనడానికి నిర్ణయించినపట గతవారం తిరుగుబాటు జరిపిన ఏడు సభ్యుల కర్నల్స్ రాజీనామా యిచ్చేందుకు, తమంతతాముగా ప్రవాసంలోనికి వెళ్ళిపోయేందుకు అంగీకరించారు. సిరిలో ముఖ్యుడుగా యెంచబడుతున్న అబ్దుల్ కరీమ్ నహ్లావి నేడు స్విట్జర్లాండుకు బయలుదేరి వెడుతున్నారు.

సంయుక్త అరబ్ రిపబ్లిక్ అంతర్భాగంగా సిరియా తిరిగి ఈజిప్టులో ఏకం కావాలనిమూడవ విప్లవ నాయకులు ఇప్పుడు రేడియో కేంద్రం అలెప్పో రేడియో నిన్నట్లా విజ్ఞప్తి చేస్తూనే వున్నది.

రెండవ, మూడవ విప్లవ నాయకుల మధ్య పరస్పర అవగాహనకు నిన్న జరిగిన కృషి ప్రారంభ మైంది. అంతటితో అలెప్పో రేడియో ప్రసారం ఆగిపోయింది.

అలెప్పో రేడియో కేంద్రంపై దమూస్కస్‌నుంచి వచ్చిన విమానాలు బాంబులు వేసినట్లు వార్త అందిందని ఇస్తాంబుల్ నుంచి రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నారు.

సిరియా-టర్కీ సరిహద్దులో ఒక సిరియన్ పతాకస్తంభంపై ఒక్కరోజులో వాలుగు పతాకాలు మారినట్లు ఇస్తాంబుల్‌కు వార్త చేరింది.

అలెప్పో, హామ్స్, హోమ్స్ ప్రాంతాలలో జరిగిన అల్లరులలో చాలామంది ఉన్నత సైనికాధికారులు విహరుతున్నారట.

కైరోకు అనుకూలంగా అలెప్పో నినాదాలు

కైరో, ఏప్రిల్ 8: ఉత్తరసిరియాలోని అలెప్పో రేడియో నిన్న టినుంచి తిరిగి ప్రసారాలు ప్రారంభించిందని "ఇది అలెప్పో రేడియో సంయుక్త అరబ్ రిపబ్లిక్ ప్రసారకూడలినుంచి వార్తలు వింటున్నారు" అని అలెప్పో రేడియో ప్రకటించిందని కైరో రేడియో గత రాత్రి ప్రకటించింది.

సిరియా, ఈజిప్టుల సమైక్యతికు బలపడుతూ అలెప్పో రేడియో పరంపరగా నినాదాలు చేసింది. అరబ్ ప్రజలు అరబ్ దేశాలు ఈ విధంగానే వాంఛిస్తున్నవని కూడా తెలియజేసింది.

గత సంవత్సరం సిరియాలో సైనిక విప్లవం జరిగి సంయుక్త అరబ్ రిపబ్లిక్ నుంచి విడిపోయింది. గత శుక్రవారం రెండవ సైనిక తిరుగుబాటు జరిగి డమూస్కస్‌లో కొత్త పాలన ప్రారంభ మైంది. నిన్న మూడవసారి తిరిగి సైనిక తిరుగుబాటు జరిగింది. తిరుగుబాటుదారులు కూడా సిరియా తిరిగి ఈజిప్టుతో చేరిపోవాలనుకుంటున్నారు.

అలెప్పోలో పలువురు పౌరుల ప్రజలు సంయుక్త అరబ్ రిపబ్లిక్‌తో సంధానాన్ని కోరుతూ "శ్రీ అఫీఫ్ ఉద్యమకారులకు" బద్ధకంగా లేవు వున్నట్లు కైరో నుంచి మిడిల్ ఈస్ట్ న్యూస్ ఏజన్సీ విలేఖరి పంపినవార్తను కైరో రేడియో ప్రసారంచేసింది.

ఉత్తర సిరియాలోని లేవుపట్టణం లటాకియాలో ప్రదర్శనలు జరిగినవని సంయుక్త అరబ్ రిపబ్లిక్ పతాకాన్ని ప్రతిష్ఠాపించి వారి అనుకూల నినాదాలు చేశారనికూడా ఆ విలేఖరి చెప్పడంలేదు.

సిరియా-ఇజ్రేల్ సరిహద్దులో పహరా కలిగించబడిన సిరియాదళాలు అమితోత్సాహంతో మెలగినవని వారి అధికారులకు నినాదాలు చేసినవని కైరోలోని ఆకాశవాణి కథనాలు తెలియజేసినవని.

బ్రిటన్ వైఖరి

లండన్, ఏప్రిల్ 8: సిరియా పరిస్థితిలో గొప్ప మార్పువస్తే తప్ప సిరియాతో రాజకీయసంబంధాలలో మార్పు వుండదని బ్రిటిష్ కామన్వెల్త్ వ్యవహారాల ప్రతినిధి ఒకరు నిన్న నిక్కచ్చిగా బ్రిటిషరిచారు.

అర్జెంటీనా కొత్త ప్రభుత్వాన్ని గుర్తించడం ఆలోచనలో వున్నట్లుఆయన చెప్పడంచారు.

సిరియాసాయుధదళాల అధిష్ఠానవర్గం నిన్న ప్రజల నుద్దేశించి ఒక ముఖ్యప్రకటనచేస్తూ సిరియాప్రాదేశికాధికారతకు బద్ధకట్టుబడులై వున్నట్లు విశదపరచిందని కైరోనుంచి ఏ.ఎఫ్.పి. విలేఖరి వ్రాస్తున్నారు.

బుధవారంనాడు సిరియాలో సైనిక విప్లవం జరిగి ఎల్ కుద్సీ పదచ్యుతుడైన విషయం పాఠకులకు విదితమే. నిన్న ఎలెప్పో మున్నగుచోట్ల కుద్సీ అభిమానులు తిరిగి విప్లవం హెచ్చించారు. ఉభయ వర్గాలకు నిన్న ఒప్పందం జరిగి ఎల్ కుద్సీ తిరిగి అధ్యక్షుడైనట్లు వెలువడింది.

సిరియా, ఉత్తర దక్షిణ భాగాలలో విప్లవ ప్రమాదం ఏర్పడగా, కొందరు సైనిక నాయకులు ఈజిప్టుతో సిరియా తిరిగి చేరిపోవాలని అంతర్జాతీయ వెయ్యిగా బుధవారంనాడు తిరుగుబాటు జరిపిన వారు పౌరప్రభుత్వానికి తిరిగి అధికారం అప్పగించక తప్పలేదని అంటున్నారు. పదాతి దళాధిపతి జనరల్ జైనూద్దీన్ ఎల్ కుద్సీని సైనిక ముఖ్య నాయకుల సమావేశానికి ఆహ్వానించారు. అది డమూస్కస్‌లో జరిగింది. అంతిట ఒప్పందం రూపొందించబడినట.

ఎల్ కుద్సీతోపాటు డమూస్కస్ సమావేశంలో పాల్గొన్న ముగ్గురు రాజకీయ నాయకులు కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యబోతున్నారు. మాజీ ప్రధానమంత్రులు నజ్రి అస్ఫాలీ, ఖలీద్ ఎల్ అజమ్, సిరియా పార్లమెంటు మాజీ అధ్యక్షుడు రుష్దీ కెఖియా శ్రీ కుద్సీతో పాటు ఆ సమావేశంలో పాల్గొన్నారు.

అందరికన్నా ఎక్కువపన్ను కట్టే వాళ్ళమీద ఒక పన్ను వేయ్యవచ్చునన్న సూచన ఆచరణ సాధ్యంకాదు.

పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీ నాయకుడుగా నెహ్రూ ఎన్నిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీకి మరో ఐదేళ్లపాటు నాయకుడుగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఇవాళ మధ్యాహ్నం జరిగిన పార్టీ సమావేశంలో శ్రీ నెహ్రూ పేరును శ్రీ సత్యరాయణ సిన్హా, సభ్యుల హర్షధ్వానాలమధ్య, ప్రతిపాదించారు.

శ్రీయుతులు జాఫీజ్ మహ్మద్ ఇబ్రహీం, జగ్జీవనరాం, కె. సి. రెడ్డి శ్రీమతి సుమిత్రబాయ్, ఈ ప్రతిపాదనను బలపర్చారు.

మరొక ప్రతిపాదన ఏదీలేనందున సభకు అధ్యక్షత వహించిన శ్రీ మొరార్జీ, నెహ్రూ నాయకుడుగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

సభలో చాలాసేపు హర్షధ్వానాలు చెలరేగాయి.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవ రెడ్డి ఈ సందర్భంలో హాజరైనారు. అస్వస్థతగా ఉన్నందున సమావేశానికి హాజరు కాలేకపోయినందుకు విచారం తెలుపుతూ శ్రీ నెహ్రూకు ఒక సందేశం పంపారు.

ఆ సందేశంలో ఇంకా ఇలా ఉన్నది:

(5 వ పేజీ చూడుడు)

బహుమతి బాండ్లలో పెళ్లికానుకలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 8: బహుమతి బాండ్ల రూపములో పెళ్లికానుకలు ఇచ్చేపద్ధతికి బల్లాండలో జల్లాకలెక్టరు ప్రారంభోత్సవము చేశారు. శ్రీ లక్ష్మీరపు లక్ష్మయ్యగారి ఇంట్లో జరిగిన వివాహంలో వధూవరులకు రు 110 ల విలువగల బహుమతి బాండ్లు లభించాయి.

గోవా వెళ్ళివచ్చిన తరువాతే వలసలు చూడ్డానికి అనుమతి

సమితి సంఘానికి పోర్చుగల్ జవాబు

లిస్బన్, ఏప్రిల్ 8: సమితిసంఘం గోవాకెళ్ళి చూసి వచ్చిందని తెలిసినప్పుడు ఇతర పోర్చుగీసు వలసలలో పర్యటించేందుకు ఆ సంఘానికి అనుమతి ప్రసాదించే విషయం ఆలోచించగలమని పోర్చుగీసు ప్రభుత్వం ప్రకటించింది.

పోర్చుగీసు ప్రభుత్వానికి సమితి సంఘం వ్రాసిన లేఖకు సమాధానంగా ఈ ప్రకటన వెలువడింది. పోర్చుగీసు వలసల పరిస్థితుల పరిశీలనకు, నివేదికలు చేసేందుకు గాను సమితి భద్రతామండలి గత డిసెంబరులో ఏడురాజ్యాల సంఘాన్ని ఏర్పరచింది. ఈ సంఘం అధ్యక్షులు మార్చి 18 న పోర్చుగల్ తమకు ఏవిధమైన కార్యాలు కలిగించదలచినదో తెలుపగోరుతూ ఒక లేఖ వ్రాయాగా, పోర్చుగల్ విదేశాంగమంత్రి శ్రీ జోగా కా మార్చి 26 న జవాబు వ్రాశారు. గోవాలో గడచిన కొద్దివారాలలో జరిగిన సంఘటనల ఈ సంఘానికి ఎంతో ఆసక్తి కలిగించేవిగా వుండాలని భావిస్తున్నామని జవాబులో చేర్కొన్నారు.

ఖద్దరుసిల్కు, వన్నె వస్తువులకు రిబేట్

ఖాదీ గ్రామోద్యోగ మండలి కొత్త విధానం

హైదరాబాద్, ఏప్రిల్ 3: అఖిలభారత గ్రామోద్యోగ మండలి వారు ఏప్రిల్ 1 నుండి రిబేట్ ఇచ్చే పద్ధతిని ఈ క్రింది విధంగా మార్చారు.

(1) ఖాదీసిల్కులు, కింబర్లు, శాలువలతో పాటు వున్ని వస్తువులకు 10% రిబేటు ఇస్తారు. ఈ మందరాపక్షిమా వస్తువులకు వర్తించదు.

(2) సిల్కు, వున్ని లేక నూలువున్ని మిశ్రమం దుప్పట్లకు కూడా 10% రిబేటు వుంటుంది.

ఖాదీ మండలివారి నిబంధనలకనుగుణంగా తయారైన ఖద్దరు వస్తువులకు మాత్రమే ఈ రిబేటు వుంటుంది.

ఆంధ్రపత్రిక
శుభకృతు సంవత్సరాది సంచిక
ఏప్రిల్ 5-వ తేదీగల దినపత్రిక ప్రత్యేక వ్యాసాలతో, చక్కని చిత్రాలతో సంవత్సరాది సంచికగా వెలువడుతుంది.
ఎక్కువ పేజీలు : వెల 13 న॥ పై॥
మేనేజర్.





ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్పోర్టు కార్పొరేషన్

తెలంగాణా ప్రాంతములోని దిగువ పేర్కొనబడిన ఖాళీలలో నియమింపబడుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

(1) కండక్టర్లు: జీతం స్కేలు రు. 80-3-110 ఖురియు ధర్యములు అను మంలోవున్న రూల్సుప్రకారము ఆయా పైమునుబట్టి యివ్వబడును. మొత్తం జీతం అంతా కలిసి నెలకు 105 రూ. ఉన్నత్తిగల అభ్యర్థులు కార్పొరేషనుచే ఏర్పాటు చేయబడిన శిక్షణ ఆరు నెలలపాటు పొంది, చివరకు పరీక్ష పాసుకావలెను. శిక్షణ కాలములో భత్యము గాని జీతంగాని యివ్వబడవు. ఉద్యోగములో చేరేముందు 100 రూ॥ సెక్యూరిటీ డిపాజిట్టు కట్టవలెను. అందరు అభ్యర్థులు ప్రవేశ పరీక్షకు, తెలియబర్చబడు తేదీనాడు, నిర్ణయించిన కేంద్రంలో హాజరవలెను.

అర్హతలు: (a) కనీసం H. S. C. పరీక్ష లేక దానికి సమానమగు పరీక్ష ప్యాసుకావలెను. (రాష్ట్ర) ప్రభుత్వపు వర్తీసుకు నిర్ణయింపబడిన కనీస మానములు విద్యార్హత.)

(b) 1-1-62 నాటికి 18 సం॥ తక్కువకాకుండా 35 సం॥ ఎక్కువ కాకుండా వుండవలెను.

జనరల్: (అన్నిఖాళీలకు సంబంధించినది)

(a) తెలంగాణాలో స్థిరపడిన వారికిన్ని షెడ్యూలు జాతులు తెగలవారికి యింకా వెనుకబడిన తరగతులవారికి కండక్టర్ల పోస్టుకు వయస్సు పరిమితిని 5 సం॥ హెచ్చింపబడును. పై ఉద్యోగములలో 17% షెడ్యూలు జాతులవారికి/తెగలవారికి మరియు 38% వెనుకబడిన జాతులవారికి రిజర్వు చేయబడును.

(b) ఇదివరకే ఉద్యోగములో వున్న వారు వారి దరఖాస్తులను వారి శాఖాధికారి ద్వారా పంపవలెను.

(c) యీ శాఖలో ఒక దఫా పనిచేసి ఉద్యోగము నుండి తీసివేయబడినవారు మరల దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు.

దరఖాస్తుదారులు తమ వయస్సు, విద్యార్హతలు మొదలగునవి సర్టిఫికేట్లతో సహా ఇతర అనుభవము విజయములతో డాక్యుమెంటరీ ఋజువులతో (సర్టిఫై చేయబడిన కాపీల మాత్రమే) ట్రాన్సుపోర్టు హైదరాబాదు సిటీ పరిహద్దులలో వున్నవారు, ది డివిజనల్ కంట్రోలర్, సెంట్రల్ డివిజన్, సిటీ బస్ స్టేషను, A. P. S. R. T. C. గాలిగుడా, హైదరాబాద్ మున్నూ, తెలంగాణా జిల్లాల ప్రాంతములలో వుంటున్నవారు ది డివిజనల్ కంట్రోలర్, తెలంగాణా డివిజన్, A. P. S. R. T. C. ముషీరాబాద్, హైదరాబాద్‌కు 7-4-62 తేదీ నాటికి మించక చేరేటట్లు పంపవలెను.

డివిజనల్ కంట్రోలర్ (టి),
ఆఫీసు ఆఫ్ ది చీఫ్ ఎగ్జిక్యూటివ్
ఆఫీసరు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు
ట్రాన్సుపోర్టు కార్పొరేషన్,
ముషీరాబాద్, హైదరాబాద్.

బకాయి చెల్లింపుకు గడువు ఇవ్వాలి

రెవిన్యూ మంత్రికి విశాఖ శాసనసభ్యుల విజ్ఞప్తి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 8: భూమి శిస్తు బకాయిలను చెల్లించుటకు వ్యవసాయదార్లకు వ్యవధి ఇవ్వాలని విశాఖపట్నంజిల్లా శాసనసభ్యులు శ్రీయుతులు వి. శ్రీరామమూర్తి, టి. సత్యానారాయణుడు, కె. అప్పలనాయుడు, ఎస్. కిషోర్, అప్పలనాయుడు, పి. వి. రమణ, గోవిందరావు రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డికి విజ్ఞప్తి చేశారు.

గత రెండు సంవత్సరాలనుంచి పంటలు విఫలమైనందున మెట్ట ప్రాంతాలలోని రైతులు ఇబ్బందులు పడుతున్నారని రెవిన్యూ ఉద్యోగులు బకాయిల వసూలుకు వత్తిడి చేస్తున్నారని విజ్ఞప్తిలో చెప్పారు. అవసరమైన సందర్భాలలో రిమిషను మంజూరు చేయించాలని కోరారు.

డాక్టర్ వృత్తి చేయండి!

ఇంటిలో విరామంగా కూర్చొని వుండేప్పుడు, పోస్టల్ ట్యూషన్ ద్వారా, హోమియోపతి చదువుకొని, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజి ద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము.

వివరములకు వెంటనే వ్రాయండి.

Indian Homoeopathic College (APM) Jullundur City.

విశాఖపట్నం పోర్టు

టెండరు నోటీసు

ఓ.ఆర్. బార్బర్డ్ నీటిపరిశోధన అభివృద్ధి పనులు చేయుటకు అనుభవము గల కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములమీద సీలుచేయబడిన టెండర్లు చీఫ్ ఇంజనీరు, విశాఖపట్నం పోర్టు వారి చేత 1962 ఏప్రిల్ 18 బుధవారం మధ్యాహ్నం 12 గంటల వరకు తీసికొనబడును.

అచట హాజరగు టెండరుదార్ల ఎదుట అదేరోజు మధ్యాహ్నం 12-30 గంటలకు టెండరు కమిటీవారిచేత టెండర్లు తెరువబడును.

టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులను పెట్టుకు రు 2/- (రెండు రూపాయల మాత్రము) చీఫ్ అకౌంటెంటు (పోర్టు) వారికి చెల్లించి, పదరు రసీదును ఆఫీసు పని చేయు ఏ దినములలోనైనను చీఫ్ ఇంజనీరు, విశాఖపట్నం పోర్టు వారికి దరఖాస్తుఫారముతోపాటు పంపి టెండరు ఫారములు మొదలగునవి పొందవచ్చును.

టెండరు ఫారములను పోస్టుద్వారా పొందగోరువారు రూ 2/- (రెండు రూపాయల మాత్రము) అదనముగా చేకింగ్ & పోస్టేజిఛార్జీలనైనా పంపవలెను.

ఎక్జిక్యూటు హార్బరు. 23,830/-

చీఫ్ ఇంజనీరు.

క్రీడారంగం

నాల్గవ వెస్టుకు మెహ్రా, కుందరంల ఎన్నిక

రెండు జట్ల ఆటగాళ్ల వివరం

పోర్ట్ ఆఫ్ స్పెయిన్, ట్రినిడాడ్, ఏప్రిల్ 8:

బుధవారంనుంచి యిక్కడ ప్రారంభంకాగల భారత్-వెస్టు ఇండీస్ నాల్గవ టెస్టు క్రికెట్ పోటీకి రెండు జట్లు తుదిసారి నిర్ణయమైనవి.

భారతీయ జట్టులో దేశాయ్, ఇంజినీర్‌ల స్థానే విజయ మెహ్రా, కుందరంలు ఆడబోతున్నారు.

వెస్ట్ ఇండీస్ జట్టులో బాలమన్ బదులు ప్రముఖ బ్యాట్స్‌మన్ సేమూర్ నర్సు చేస్తారు. భారత్‌లో ఈయన పోట చెయ్యడం ఇదే మొదటిసారి.

రెండు టీముల ఆటగాళ్ల పేర్లిచ్చి.

భారత్: పటౌడీనవాబ్ (కెప్టెన్), విజయమెహ్రా, పర్లీ దేశాయ్, పర్డీ, సుంద్రేకర్, ఉమ్రిగార్, బోర్డ్, జయసింహ, దురాని, వడ్కర్ని, కుందరం.

సహాయ ఆటగాడు: ప్రసన్న.

వెస్ట్ ఇండీస్: వారెల్ (కెప్టెన్), సోబర్స్, మెక్‌మారిస్, కన్హాయ్, పోలార్స్, పరీస్, రోడ్రిగ్స్, సెండాంక్, హాల్, గిబ్స్, స్టేయర్స్.

సహాయ ఆటగాడు: సాలమన్.

కంట్రాక్టర్

మనుష్య అస్పత్రిలో చికిత్సపొందిన శ్రీ నరి కంట్రాక్టర్ బాగా కోలుకొని బర్బడోస్‌నుంచి విమానంలో యిక్కడకు వచ్చారు. విమానంద్వారా ఆయన వడబడలేదు. విమానంనుంచి విమానాశ్రయం అవతలకు వడచిరాగలిగారు. ఇక్కడ ఇంకా చికిత్స పొందుతారు. భారతజట్టు వర్సిటీ పూర్తి అయ్యేవరకు శ్రీ కంట్రాక్టరు వెస్ట్ ఇండీస్‌లోనే వుంటారు.

విష్ణుమోహన్‌పై సుబ్రహ్మణ్యం గెలుపు

మద్రాసు టెన్నిస్ పోటీల ఫైనలులో

మద్రాసు, ఏప్రిల్ 3: నేడిక్కడ సుసుణ విలాసపథ టెన్నిస్ టోర్నమెంటు సింగిల్స్ ఫైనలులో రబ్బరుపంటి కిరీటంకల వి. ఆర్. కాలసుబ్రహ్మణ్యం, శ్రీ ఎస్. విష్ణుమోహన్‌ను పరాజయ పెట్టలో 6-4, 6-1, గేములతో ఓడించినట్లాయెను.

ఇంకటితో టెన్నిసు పగరంలో టెన్నిస్ సీజన్ పరిసమాప్తి చెందింది.

పాకిస్తాన్‌పై భారత్ విజయం సంపూర్ణం

లాహోరు, ఏప్రిల్ 3: నేషనల్ కోచింగ్ కేంద్రపు మైదానంలోటీలో మిగిలిన రెండు సింగిల్స్ మ్యాచీలను భారత్ గెలుచుకొనడంతో పాకిస్తాన్‌పై భారత్ కు 5-0 మ్యాచ్‌లతో ఘనవిజయం సిద్ధించింది.

నేడు శ్రీ పేషజక్ లాల్ శ్రీ జయదేవ్ కైవసం 8-0, 6-1, 6-8 గేముల తేడాతో, శ్రీ అశ్వార్ అలీ శ్రీ ముజాఫర్ పీర్జాద్‌పై 6-2, 7-5, 4-6, 6-4 గేములతోను గెలుపొందారు.

253 కు కామన్‌వెల్త్ ఆల్‌ఔట్

పెనాల్టీ 64 పరుగులు: పోటీ "డ్రా" అయ్యే సూచన

బొంబాయి, ఏప్రిల్ 8: కామన్‌వెల్త్ భారత క్రికెట్ కంట్రోలు బోర్డు అధ్యక్షునిజట్టు క్రికెట్ పోటీలో నేడు-చివరిరోజు-మధ్యాహ్న భోజన విరామ సమయానికి కామన్‌వెల్త్ జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 253 పరుగులకు ఆల్ ఔట్ అయినది. పెనాల్టీ 64 పరుగులు చేసి ఔట్ అయినారు.

ఇక భారతీయజట్టు 195 నిమిషాల ఆటకాలంలో 300 పరుగులు చేస్తే ఆట గెలిచినట్లు.

స్కోర్లు: కామన్‌వెల్త్: మొదటి ఇన్నింగ్స్ - 518 (సిప్సన్ - 104, క్రెయిగ్ - 101, గ్రాహమ్ - 95, కామ సుబ్బారావు 51)

క్రికెట్ బోర్డు అధ్యక్షుని జట్టు: మొదటి ఇన్నింగ్స్-472.

(అధికారి 150, అమ్రోలీవాలా 90)

కామన్‌వెల్త్: రెండవ ఇన్నింగ్స్-119

పోటీ బహుశా "డ్రా" కావచ్చు.

శ్రీ తాడేపల్లి శ్రీరాములు మృతి

బందరు, ఏప్రిల్ 1: ప్రాథమిక వైద్య ప్రముఖులు, ఆశేష సంవత్సరాల ఆంధ్రా బ్యాంకుకు మేనేజింగ్ డైరక్టరుగా పనిచేసి, ప్రస్తుతం డైరెక్టరుగా వుంటున్న శ్రీ తాడేపల్లి శ్రీరాములుగారు (60) నేడు ఉదయం 11-30 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు. వీరు కొద్దికాలంగా అస్వస్థతులుగా వుంటున్నారు.

ఆంధ్రా బ్యాంకుకు వీరు 1928 నుండి 1937 వరకు డైరక్టరుగాను, తిరిగి 1940 లో డైరెక్టరుగా ఎన్నికై, 1941 నుండి 1961 జూన్ వరకు మేనేజింగ్ డైరెక్టరుగా వ్యవహరించి, ప్రస్తుతం డైరెక్టరుగా వుంటున్నారు. ఈ పదవీకాలం ఈ బంధువరం మేనెలతో పూర్తవుతుంది. వీరికి భార్య, నలుగురు కుమారులు వున్నారు.

శ్రీరాములుగారి మృతికి సంతాపంగా ఆంధ్రాబ్యాంకు ప్రధాన కార్యాలయం, వాడరేవుదార్ల సహకారసంఘం మూసివేస్తారు. వైద్యసహజనులవారు సంతాప సభ జరిపారు.

మద్రాసులో ఆంధ్ర బ్యాంకి శాఖలలో సంతాపం

శ్రీరాములుగారి మరణవార్త తెలియగానే మద్రాసు నగరంలో వున్న బ్రాంచీలు ఆంధ్రాబ్యాంకు కార్యాలయాలు, వారి పొగరకార్డం రెండవ శేదీ శుభ్రాన్ని మూసివేశారు.

రాష్ట్రవార్తలు

కృష్ణాజిల్లా యువజన ఉత్సవాలు

యువకులకు కలెక్టర్ సలహా

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, మార్చి 28: మహత్తర భారతదేశాన్ని రూపొందించాలన్న లక్ష్యంతో యువకులు దేశాభివృద్ధికి శక్తికొలది కృషి చేయాలని, కృష్ణాజిల్లాయువజనోత్సవాలముగిసేవరకలో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లు శ్రీ ఎస్. ఎ. కరీం యువకులకు సలహా ఇచ్చారు.

జపాన్‌లో ఒక కుటుంబ అవసరాలన్నిటినీ రెండొకరాల పొలం తీరుస్తోందని యిటీవల యీ జిల్లాకు వచ్చిన జపాన్ బృందం తెలిపినదనీ, ఆ పరిస్థితి మన దేశంలోకూడ ఏర్పడేటట్లు మనం కృషి చేయవలసి ఉన్నదనీ ఆయన అన్నారు.

ఈ ఉత్సవాలు గన్నవరంలో యీనెల 22 నుంచి 24 వ తేదీ వరకు జరిగాయి. పట్టేరు కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి ఎస్. సీతారామమ్మ పతాకావిష్కరణతో ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. జిల్లా పరిషత్తు హైస్కూలు ఆవరణలో జరిగిన యీ 'యువజన శిబిరాని'కి వీరపల్లి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎ. వి. కె. రామబ్రహ్మం ప్రారంభోత్సవం జరిపారు. గన్నవరం బ్లాక్ అభివృద్ధిశాఖాధ్యక్షులు శ్రీ ఇ. వి. ప్రసాదరావు, శిబిర అధికారి యీ యువజనోత్సవాలను, యువక శిబిరాన్ని పడపడింగలగల అవశ్యకతను వివరించారు. రాత్రి సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

మరునాటి కార్యక్రమం క్రమదాసంతో ఆరంభమైంది. సంగీతము, ఏకాంకికలు, ఏకపాత్రాభినయం పోటీలు, వాగ్వరిసీ సభలు జరిగాయి. ఈ పోటీలను హైస్కూళ్లకు ప్రధానోపాధ్యాయుడు శ్రీ టి. వి. సుబ్బారావు నిర్వహించారు.

గన్నవరం సహకార బ్యాంకు అధ్యక్షుడు శ్రీ పలిపల సీతారామయ్య యువజనోత్సవాలను ప్రారంభించారు. విద్యాశాఖ విస్తరణాధికారి, జాంఘిక విద్య ఉద్యోగి సహాయంతో వయోజన విద్య మహిళామండలుల స్థాపన మొదలగు విషయాలపై చర్చ జరిగింది.

24 వ తేదీన వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలలో యువకుల పాత్రను గురించి జిల్లా వ్యవసాయాభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ ఎల్. వి. ఎల్. నరసింహారావు, జాతీయ పొదుపు ఉద్యమాన్ని గురించి యీ ఉద్యమ అధికారి శ్రీ జి. భుజంగరావు మాట్లాడారు.

కలెక్టరు శ్రీ కరీం పిడ్కోలు ప్రసంగం ఇస్తూ గ్రామాలను సర్వతోముఖాభివృద్ధి చేయడంలో యువకులు తమ పాత్రను పూర్తిగా నిర్వహించవలసి యున్నదన్నారు. ఈ పిడ్కోలు పథకం శ్రీ ఎ. వి. కె. రామబ్రహ్మం అధ్యక్షతన వివరించారు. విద్యాశాఖాధికారిణి శ్రీమతి సీతారామమ్మ స్వాగతం చెప్పారు. శ్రీ జి. వెంకటేశ్వరరావు వందనసమర్పణ చేశారు.

చోడవరంలో అనాథ బాలల వసతిగృహము

చోడవరం, మార్చి 19: స్థానిక ప్రేమ సమాజం ఆవరణలో అనాథ బాలలకుగాను నిర్మించే మానవ వసతి గృహానికి గత 9 వ తేదీన శ్రీ పూర్వ సాంబమూర్తి శంకుస్థాపన చేశారు. ఈ వసతి గృహ నిర్మాణానికి కేంద్ర సాంఘిక సంక్షేమమండలివారు రు. 7 వేలు విరాళమిచ్చారు. శంకుస్థాపనోత్సవానికి పోలకయిన పుర ప్రముఖులకు అల్పాహారవిందు జరిగినది.

గౌడ మహాజనసంఘం

గుడివాడ, మార్చి 29: ఆంధ్ర రాష్ట్ర గౌడ మహాజనసంఘ కార్య నిర్వాహకవర్గం యిటీవల యిక్కడ శ్రీ బత్తిన మార్కండేయులు అధ్యక్షతన సమావేశమై, మద్య పాన నిషేధ చట్టమువల్ల వృత్తిని కోల్పోయినవారికి బంజరు భూములు మంజూరు చేయవలసినదిగా ప్రభుత్వమును కోరుతూ, తీర్మానించినది. ఈ చట్టమువల్ల ప్రభుత్వమునకు రు. 15 కోట్లు ఆదాయము తగ్గి పారదర్శకాన్ని, పూర్వముకంటే త్రాగుడు దేశంలో ఎక్కువయినది కాబట్టి మద్యపాన నిషేధమును ప్రభుత్వము రద్దు చేయాలని, వృత్తిని కోల్పోయిన గౌడుల పిల్లలకు విద్యార్థులకు ఉచిత విద్యావకాశము యివ్వవలయునని, కార్యవంతులైన ఒంటరి, బలిజ, కాపు, తెలగ మొదలైన తెగలను వెనుకబడిన జాతులలో చేర్చుటవల్ల నిజంగా వెనుకబడిన జాతులకు తగిన అన్యాయము జరుగుతున్నది గనుక ప్రభుత్వము వాటిని వెనుకబడినజాతుల జాబితానుంచి తొలగించాలని కోరుతూ, సమావేశం తీర్మానించింది.

డోన్ పంచాయతీ సమితి

డోన్, మార్చి 27: పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ కె. వెంకటపెట్టి అధ్యక్షతన సమితి 7 వ స్థాయీ సంఘ సభ్యులుగా క్రింద్రివారు ఎన్నుకోబడినారు. శ్రీయుతులు వి. శేషన్న (డోన్ పంచాయతీ బోర్డు సభ్యులు) పి. రాజారత్నరావు (గోకులపాడు), తలారి వెంకయ్య (కోను), జి. రామమబ్బయ్య (స్వామి) బత్తెదావ్వ (డోను), ఎం. గోరంట్ల (ఓబారు కొండ), కె. వెంకటపెట్టి (డోను).

ప్రభుత్వ బస్సు సర్వీసు స్థితి

గుడివాడ వకీళ్ళ విజ్ఞప్తి

గుడివాడ, మార్చి 28: ప్రజలకు అవసరంగావున్న ప్రభుత్వ బస్సు సర్వీసు పరిస్థితులను వెంటనే మెరుగుపరచవలసిందిగా స్థానిక న్యాయవాదుల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

బస్సులు వాటి నియమావళి ప్రకారం నడవకపోగా, ఉన్నవాటిలో సగం రిపేరులో వున్నవని తెలుస్తున్నదనీ ముప్పైనిరుగ్గుల్లో కూడా గంటల తరబడి నిల్చొని కూడా తీరా బస్సు వచ్చాక బలాబలాలు ప్రదర్శించుకుంటేగాని సీటు దొరకడం లేదనీ, ప్రయాణికులకు షెడ్డు, మంచినీటి సౌకర్యాలు అంతకన్నా లేవనీ, ఉదయం గుడివాడనుండి బయలుదేరే బస్సులు దుమ్ముతో నిండివుండి ప్రయాణయోగ్యంగా లేవని న్యాయవాదుల సంఘం తమ విజ్ఞప్తిలో పేర్కొన్నది. (స్వ. వి.)

సంగీతసభ కార్యకర్తల సమావేశం

రాజమండ్రి, మార్చి 27: ఆంధ్రప్రదేశ్ సంగీతసభ కార్యకర్తల సమావేశం గత 18 వ తేదీన శ్రీ పోలవరపు రామచంద్రరావు అధ్యక్షతన శ్రీ అవసరాల కామరాజు భవనంలో జరిగింది.

సంగీత విద్యాపరివృద్ధికి ఒక ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలని, ఆస్థాన సంగీత విద్వాంసుని నియమించి ఆస్థానవారిని శాసన పరిషత్ సభ్యులుగా నియమించవలయాలని, రాజ్య సభకు రాష్ట్రమునుంచి ఒక గాయక విద్వాంసుని సభ్యునిగా నామినేట్ చేయించాలని సమావేశం రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసింది.

ఆంధ్ర విశ్వ విద్యాలయంలో సంగీత విద్యావేత్త నొకరిని అధ్యాపకులుగా నియమించాలని కోరుతూ తీర్మానించారు. జిల్లా నుంచి అన్ని హైస్కూళ్లలో సంగీతము అప్షనల్ సబ్జెక్టుగా ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు శిక్షణ యిచ్చేటట్లు చేయాలని విద్యాశాఖాధికారిని అభ్యర్థించారు.

శ్రీ మున్గా పాపయ్యశాస్త్రి వందన సమర్పణ చేశారు.

రాజమండ్రి రోటరీ క్లబ్

రాజమండ్రి, మార్చి 23: రాజమండ్రి రోటరీ క్లబ్బు వార్షిక, కార్యోద్యోగుల ఎన్నిక ప్రస్తుతాధ్యక్షులు శ్రీ అడ్డేపల్లి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. క్రిందివారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శ్రీయుతులు పోతా వజ్రల మార్కండేయరావు (అధ్యక్షులు), అడ్డంకి వెంకట సుబ్రహ్మణ్యేశ్వరశర్మ (ఉపాధ్యక్షులు) కొప్పూరి నాగిరెడ్డి (కార్యదర్శి), మీర్ ఖుర్షీద్ అలీ (సహాయ కార్యదర్శి), హెచ్. వి. చౌహాన్ (కోశాధికారి), ఎ. వి. శర్మ, నాగబత్తుల శ్రీనివాసరావు, డాక్టర్ ఎం. వి. హనుమంతరావు, వాడ్రేవు బాపిరాజు (డైరెక్టర్లు). (స్వ. వి.)

కాకినాడ రోటరీక్లబ్బు

కాకినాడ, మార్చి 27: కాకినాడ రోటరీ క్లబ్బుకు ఈ క్రిందివారిని 1962-63 సంవత్సరానికి కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీయుతులు పి. వి. ఎస్. రాజు (అధ్యక్షులు), డాక్టర్ కె. రామచంద్రరావు (ఉపాధ్యక్షులు), కె. సుబ్బరాజు (కార్యదర్శి), కోదూరి వీర్రాజు (సహాయ కార్యదర్శి), రేపాక సుబ్బారావు (కోశాధికారి), జి. వి. బి. సుబ్రహ్మణ్యం (పార్లమెంటు—ఎక్ట్— అకౌంట్స్) ఎం. ఎస్. వాయక్, డాక్టర్ కె. చంద్రరావు, పి. విశ్వనాథమూర్తి, ఎస్. దొరబాబు, వి. మార్కండేశ్వరరావు, జి. వెంకటరత్నం (డైరెక్టర్లు.)

అగ్ని ప్రమాదం

హైదరాబాద్, ఏప్రిల్ 1: చిత్తూరు జిల్లా మదనపల్లి తాలూకా శేడి గ్రామంలో మార్చి 29 వ తేదీన సు. 12 గంటల సమయంలో సంభవించిన అగ్ని ప్రమాదంలో 104 ఇండ్లు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో సర్వమోయిన ఆస్తి విలువ సుమారు రూ. 85,000 లు వుంటుంది. మనుష్యుల కెవ్వరికీ ప్రాణహాని సంభవించలేదు. అయితే ఒక దూడమాత్రం మంటలవల్ల మరణించింది.

శ్రీ రామాచారికి సన్మానం

విజయవాడ, మార్చి 23: హిందూ పోస్ట్ ఐడియల్ ఇన్సూరెన్స్ జనరల్ మేనేజరు, ఆంధ్ర బ్యాంకు డైరెక్టరు శ్రీ ఎస్. రామాచార్ ఇటీవల కోటరీ ఇంటర్నేషనల్ ఆహ్వానంపై న్యూజీలాండ్, ఆస్ట్రేలియాలను పర్యటించి తిరిగి వచ్చిన సందర్భంగా స్థానిక వాణిజ్య, పారిశ్రామికమండలి నిన్న సత్కారం జరిపింది. సభకు మండలి అధ్యక్షుడు శ్రీ బద్దు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. తమ పర్యటన అనుభవాలను శ్రీ రామాచార్ వివరిస్తూ ఆ దేశాలలోని వ్యాపారస్థులు తమ సంస్థాన్ని బాగా రూపొందించుకొన్నారనీ, ప్రభుత్వంపై వారికి మంచి పలుకుబడి ఉన్నదనీ అన్నారు. అక్కడ వ్యవసాయ పరిశోధనశాలలో శాస్త్రీయ పద్ధతులను అవలంబిస్తున్నారన్నారు. శ్రీ బుద్ధి సుబ్రహ్మణ్యం, కాసనపల్లి యుడు శ్రీ దంటు భాస్కరరావు మాట్లాడారు. మండలి కార్యదర్శి శ్రీ ఎస్. అంజనేయులు వందనాల మందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

బొబ్బిలి రైల్వే ప్రయాణికుల సంఘం

బొబ్బిలి, మార్చి 29: నాగపూర్ ప్రాంతం రైల్వే వినియోగదార్ల సంఘ సభ్యులుగా బొబ్బిలి రైల్వే ప్రయాణికుల సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ పి. వి. సీతారామస్వామిగారిని నియమించారు.

మార్కెట్ ధరలు

హైదరాబాద్

హైదరాబాద్, ఏప్రిల్ 3: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1. వన్నబియ్యం	75/95
2. దొడ్డుబియ్యం	56.50/58
3. తక్కువబియ్యం	58/61
4. సంబరు 19 బియ్యం	57/62
5. గొట్టిబియ్యం	
6. వెం. 24 బియ్యం	74/80
7. ఎస్. కె. టి. బియ్యం	72/76
8. కుసుమ బియ్యం	60/64
9. కె. 12 బియ్యం	64/68
10. దిలీ భోగాలు బియ్యం	61/63
11. తెల్ల జొన్నలు	42.75/43.50
12. వాస్తి జొన్నలు	38/39.50
13. పచ్చ జొన్నలు	36/37
14. మక్కలు	116/118
15. కందులు	41.75/44
16. ఎర్ర కందులు	35.15/38
17. పెసలు	43/48
18. మినుములు	50/67.50
19. అంకలు	
20. తువరలు	42/43
21. ఉలవలు	25.50/26 25
22. శెనగలు	33/40
23. నూరి	113/176
24. చింతపండు	65.50/95
25. ఉల్లిగడ్డ	6/12
26. గోధుమలు	56/64
27. ఎర్రగోధుమలు	48/49
28. మక్క గోధుమలు	52/54
29. కుసుమలు	48.75/51
30 నువ్వులు	115/128
31. ఖరాబి పలుకు నువ్వులు	76/82 50
32. ఖరాబి నువ్వు పెద్దది	95/102
33. అముదాలు	61/65
34. పల్లి గింజలు	32.75/38
35. జూనె	19.25
36. పెద్ద కందినువ్వు	57/59
37. చిన్న కందినువ్వు	50/52
38. పెసరపప్పు	86/90
39 జీలకర్ర	65/68
40. సీమ జీలకర్ర	46/51
41. మిరపకాయ	55/56
42. అంబ పప్పు	41/42
43. ధనియాలు	65/72
44. ఖారాకాయ	

బంగారు మార్కెట్

హైదరాబాద్, ఏప్రిల్ 3 పమ్మరాజు రామయ్యగారి సంతతియ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధి యూలర్ బజార్, హైదరాబాద్, ఫోన్ 5 నంబరు 4890.

1. బంగారం	120.50
2. బంగారు పీపుల	120.75
3. నగలకు	96.00
4. వెండి (1 కిలోగ్రాం బరు)	221.00
5. వెండి (10 గ్రాముల బరు)	2.25

తాడేపల్లిగూడెం మార్కెట్

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 8: స్థానికంగా నేటి భాగ్యంధరలు ఇవి:

కిలో	166 పౌ॥ రు. 88.00
అప్పుడాలు	27-25
సన్నకృష్ణకాటులు	166 పౌ॥ 80.00
పచ్చిబియ్యం ఎలుకుతి ధరలు: (164 పౌన్లు పంచీలోపలో)	
అప్పుడాలు	రు. 41-50
సన్నకృష్ణకాటులు	47-25
బంగారు తీగలు	57-00
ఉప్పుడుబియ్యం:	
అప్పుడాలు	40-50
జానంగి	40-50

(స్వ. వి.)

మద్రాసు

—మద్రాసు, ఏప్రిల్ 3:

నగలకు (8 గ్రాములు)	రు. 98.50
మైసూరు బంగారం (10 గ్రాములు)	రు. 123.00
మైసూరు బంగారం (10 గ్రాములు)	రు. 120.50
వెండి దిమ్మెలు రెడి (1 కిలో గ్రాం)	రు. 220.30
వెండి చిల్లర ధర (10 గ్రాములు)	రు. 2.30

వేరుశెనగ నూనె (100 కిలోగ్రాం)

తుద్రాసు గిడంగివద్ద చిల్లరగా వస్తు పెట్టెర్ 3 యస్. యం. ఎ. రెడి	రు. 184-30
100 కిలోగ్రాం:	
తిరువూరా రు	రు. 154.00
80 కిలోగ్రాం:	
వేరుశనగకాయలు (మేలురకంనంట)	
సుపీరియర్	78/00
(Bold)	74/00
(16.5 కిలోగ్రాం)	
స్పిన్ యం. ఆర్.	రు. 41—75
అలోక్	రు. 40—55
రాజా	రు. 40—55

పత్తి కాయ

100 కి. గ్రాముల బస్తా రు.	
పత్తి	113-50-114-00

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్క్, ఏప్రిల్ 2: న్యూయార్క్ కాటన్ మార్కెట్ ధరలు ఈ రోజు మంచి మార్చి నెలలో కాటన్ నెలలో విడుదల అయే సరుకులు వెందివన్నై వుంటాయి.

ప్రారంభం ధర	34.40
ముగింపు ధర	34.32

బొంబాయి మార్కెటు

బొంబాయి, ఏప్రిల్ 3:

వెండి రెడి	రు. 219.50
బంగారం రెడి	రు. 119.60
నగలకు	రు. 97.00

తృతీయ లోక్‌సభ

ఎన్నికల కమీషన్‌చే సభ్యుల జాబితా ప్రకటన

489 మంది లో 283 మంది కొత్తవారు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: వివిధ పార్లమెంటరీ వియోజక వర్గాలనుండి లోక్‌సభల తొర్గుకు ఎన్నికల కమీషన్ నేడు ప్రకటించటంతో మూడవ లోక్‌సభ క్రమబద్ధంగా అమలులోకి వచ్చింది.

1951 ప్రజా ప్రాతినిధ్య చట్టం 73 వ సెక్షన్ ప్రకారం మూడవ లోక్‌సభను ఏర్పాటు చేయటానికి ఒక ప్రకటన చేయవలసి ఉంది.

కొత్త సభకు ఎన్నికైన 489 మంది సభ్యులలో 283 మంది మొదటంగా ఎన్నికైనవారు. 356 స్థానాలు సాధించిన కాంగ్రెస్ పక్షంలో 182 మంది కొత్తవారు. 29 స్థానాలు సాధించిన కమ్యూనిస్టు లోక్‌సభా పక్షంలో 18 మంది కొత్తవారు. 14 మంది గల జన సంఘంలో 12 మంది, 12 మంది గల ప్రజా సోషలిస్టుపార్టీలో 6 గురు, 6గురు గల సోషలిస్టు పార్టీలో 5 గురూ కొత్తగా ఎన్నికైనవారే.

కొత్తగా ఎన్నికైన, మిగిలిన సభ్యుల సంఖ్య 60. వీరిలో 18 మంది స్వతంత్రపార్టీ వారు, 7 గురు ద్రావిడ మున్నేట్రకజగం వారు. అకాలీలు ముగ్గురు. స్వతంత్రులు, తదితరులు 32 మంది.

లోక్‌సభ మొత్తం సభ్యుల సంఖ్య 507. ఇందులో 494 స్థానాలకు ప్రత్యక్షంగా ఎన్నికలు జరుగుతాయి. జమ్మూ కాశ్మీర్ శాసనసభ ఆర్నుగురిని ఎన్నుకుంటుంది. 7 గురు నామినేటెడ్ సభ్యులు. వీరిలో ఇద్దరు ఆంగ్లో—ఇండియనులు. ఆంధ్రమాన్, నికోబార్‌దీవులు, అండమాన్ దీవులు, లక్షదీవులు, మినికాయ్ అమినీ దీవులు, దాద్రా నగర్ హవేలి. శాంతి భద్రతల దృష్ట్యా పర్వత ప్రాంతాల నుండి ఒక్కొక్కటి నామినేట్ చేస్తారు.

తూనెలాఖరులో హిమాచల్‌ప్రదేశ్‌లోని కాంగ్రా లోక్‌సభా స్థానాలకు, పంజాబ్‌లోని కురుక్షేత్ర స్థానానికి ఎన్నికలు జరుగవలసి ఉంది.

లోక్‌సభలో స్త్రీలు 36 మంది. ఎన్నికలలో 61 స్థానాల్లో 66 మంది స్త్రీలు పోటీ చేసి ఉన్నారు.

489 మంది లోక్‌సభ సభ్యులలో వివిధ పార్టీల జాబితాలు ఇలా ఉన్నాయి.

కాంగ్రెస్ 356, కమ్యూనిస్టు 29 (ప్రజా సోషలిస్టుపార్టీ 12, జన సంఘం 14, స్వతంత్రపార్టీ 18, సోషలిస్టులు 6, రిపబ్లికనులు 3, హిందూ మహాసభ 1, రామరాజ్య పరిషత్ 2, ఫార్వర్డ్‌బ్లాక్ 2, జార్ఖండ్ 3, ద్రావిడ మున్నేట్రకజగం 7, గణతంత్ర పరిషత్ 4. అకాలీదళం 3. ముస్లింలీగు 2. తదితరులు 27



గుంటూరులో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ పశు పోదర్శనంలో ఎక్కువ పాలు ఇచ్చినదిగా (రోజుకు 37 4 కొన్నులు) బహుమతి పొందిన ఒంగోలు అవు కృష్ణాజిల్లా గుత్తవల్లేకు కాస్తవ్యులు శ్రీ వల్లభనేని రంగయ్యగారిది.

తెలుగులో పిల్లల పుస్తకాలు

రాష్ట్ర ప్రభుత్వంచే బహుమతి ప్రదానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు ఏప్రిల్ 3 'పిల్లల సాహిత్య ప్రోత్సాహ' పథకం క్రింద భారతప్రభుత్వం వివిధ ప్రాంతీయ భాషలలో వెలువడిన అత్యుత్తమ పిల్లల పుస్తకాలకు పారితోషికాలిస్తోంది.

కేంద్రప్రభుత్వమిచ్చే బహుమానాలతోపాటు తెలుగులో ఉత్తమపుస్తకాలు రచించిన రచయితలకు రాష్ట్ర శాసన ప్రభుత్వం రు 500లు ఇవ్వదలచింది.

ఈ క్రింది పుస్తకాల రచయితలకు ప్రచురణకర్తలకు రాష్ట్రప్రభుత్వం రు 500 లు ఇవ్వడానికి నిశ్చయించింది.

(1) ఓరియంటల్ లాంగ్ మన్స్ లిమిటెడ్ (మద్రాసు) వారి 'కడుపులో గారడీ' అనే పుస్తకం (7-14 ఏళ్ళ పిల్లలకు).

(2) శ్రీ వారణాశి సత్యనారాయణ మూర్తి (అమలాపురం) వ్రాసిన 'అల్లరి గోపి అద్భుతయాత్రా' అనే పుస్తకం (8-6 ఏళ్ళ పిల్లలకు).

అమెరికాకు 50 వేల టన్నుల భారత్ చక్కెర

ప్రతిగా డాలర్లిచ్చి వ్యవసాయసరుకుల కొనుగోలు

వాషింగ్టన్, ఏప్రిల్ 3: "పంచదార ఉత్పత్తి చేస్తున్న పేదు దేశాలు డాలర్లు యిచ్చి అమెరికా వ్యవసాయ సరుకులను కొనటానికి అంగీకరించినట్లు దీనికి ప్రతిఫలంగా 149 వేల చిన్నటన్నుల చక్కెరను యీ దేశంలో అమ్ముకోటానికి ఆ దేశాలకు కేటాయింపులు యివ్వనున్నట్లు అమెరికా వ్యవసాయశాఖ నిన్న ప్రకటించింది.

కనుమరుగైపోయిన యీ ఏర్పాటు అనుసరించి ఫ్రెబ్రవరి 50 వేల టన్నుల భారతదేశం 50 వేల టన్నుల, అమ్ముకోటానికి విలేర్పడుతుంది.

ఇంకా కోయింటాంగ్ చైనా 29 వేల టన్నులు, కొలంబియా, ఎల్ సాల్వడార్, పరాగ్వే, గ్వాటిమాలాలు తలా అయిదేసి వేల టన్నుల పంచదారను విక్రయించుకో గలుగుతాయి.

హత్యానేరంలో స్త్రీకి ఏడాదిశిక్ష

హైదరాబాదు, ఏప్రిల్ 3: రత్నమ్మ మరణం సందర్భమున హైదరాబాదు అదనపు సెషన్సు జడ్జి శ్రీ శంకరరాజు తిప్పమ్మకు ఒక సంవత్సరం కఠినశిక్ష విధించారు.

తిప్పమ్మ ఉపపతి మహమ్మద్ మూలాకాకు 15 రోజులు శిక్ష విధించారు.

నేరస్థులిద్దరు కలసి 1961 డిసెంబరు 24, 25 తేదీలలో కాండూరుతాలూకా జంటుపల్లి గ్రామంలో మూలాకా ఉండుకత్తెతో రత్నమ్మను (30) హత్య చేసినట్లు ప్రాసిక్యూషన్ కథనం ద్వారా తెలుస్తోంది. హత్య జరిగినదాకు రాత్రి తిప్పమ్మ, రత్నమ్మ పోట్లాడుకున్నారు. ఆ పోట్లాటలో రత్నమ్మను తిప్పమ్మ గొంతు పిసికినట్లు, మూలాకా కొట్టినట్లు తెలుస్తోంది.

నేరస్థుని తరపున శ్రీ యం. వి. కాగన్నాథ్, ప్రభుత్వము తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ హెచ్.ఆర్. జాయుడు పనిచేశారు.

చింతలబస్తీ హత్యానేరం

మరో 4 గురి అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 3 చింతలబస్తీలో జరిగిన హత్యాసంబంధముగా నగర పోలీసు, క్రైం విభాగపువారు మరో నలుగురిని అరెస్టుచేశారు. కొత్తగా అరెస్టయిన వారిని కలుపుకొని ఇప్పటివరకు 9 మందిని అరెస్టుచేశారు. అరెస్టుచేసినవారిని మాజిస్ట్రేటు ముందు హాజరుపరచి ఏప్రిల్ 5 వరకు రిమాండులో ఉంచుటకు అనుమతిపొందారు. ఇంకా దర్యాప్తు సాగుతోంది.

పాత కే. జీ. అరెస్టు

పాతబస్తీలో, ఒక ఇంటినుండి పెయింటరూ పాయు అంతిలు కనబడ కట్టుయంత్రము, నిలువగల వస్త్రాలను డాంగిలించివిశాకనే అనుమానము పై ఛాదర్ ఘాట్ పోలీసులు పాత కే. జీ. శాఖా ఫరీదుద్దీన్‌ను అరెస్టు చేశారు. పట్టుయంత్రాన్ని పోలీసులు స్వాధీనము చేసుకున్నారు.

అగ్నిప్రమాదంలో పాలుని మరణం

విశాఖపట్నం జిల్లా, పిఠాపురాలి గ్రామంలో అగ్నిప్రమాదము సంభవించి 120 ఇళ్లు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదములో 8 పిల్లి కాలుని ప్రాణంపోయినట్లు అధికారిక ప్రకటనద్వారా తెలుస్తోంది.

పారిశ్రామికవాడల ఏర్పాటుకు ఋణాలు

జీవితభీమా సంస్థ పరతులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1. పారిశ్రామిక వాడలు నెలకొల్పేందుకు పారిశ్రామిక సహకార సంఘాలకు, జాయింట్ స్టాక్ కంపెనీలకు, జీవితభీమా సంస్థలుంచి ఇక అప్పులు లభిస్తాయి. పారిశ్రామిక వాడ ఏర్పాటు ఖర్చులో 60 శాతంలు దాకా ఇలా ఋణంగా లభిస్తుంది. అయితే మొదటగా 40 శాతం డబ్బు పెట్టుబడిగా గాని ప్రభుత్వ ఋణం, మూలధనం రూపంగా కలిసిగాని, సూచించకలసి వుంటుంది.

ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక సూచన చేస్తూ 30-50 ఏండ్లలో తిరిగి చెల్లించ వలసిన ఋణాలు మంజూరు చేయవలసిందిగా కోరింది.

ఇప్పటికి 49 కోట్లు వ్యయం

న్యూఢిల్లీ, మార్చి 30: ప్రభుత్వ పథకాలలో పారిశ్రామిక గృహాల నిర్మాణపథకానికి నిన్నటి డిసెంబరు అఖరువరకు రు 48 కోట్ల 97 లక్షలు 146787 ఇండ్ల నిర్మాణం నిమిత్తం సహాయంగా మంజూరు చేయబడిందని కేంద్ర గృహనిర్మాణ, పరిపాలనాశాఖ 1961-62 సమీక్ష నివేదిక పుస్తకమందు డిసెంబరు అఖరువరకు పూర్తి అయిన ఇండ్ల సంఖ్య 118238

తక్కువ ఆదాయాలు గలవారికి ఇండ్ల నిర్మాణ పథకం క్రింద వివిధ రాష్ట్రాలకు రు. 42 కోట్ల 74 లక్షలు ఇచ్చారు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో పారిశ్రామిక గృహనిర్మాణ పథకాలక్రింద కొనిన కొత్త పథకాలు రు. 90 కోట్లు. తృతీయ ప్రణాళికలో వివిధ గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి, పథకాల క్రింద రు 142 కోట్లు, జీవితభీమా సంస్థలనుంచి రు 60 కోట్లు లభిస్తాయి.

మైసూర్, ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లకు కేంద్రసహాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: మైసూర్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో పారిశ్రామిక కార్మికులకు ఉద్దేశించబడిన కొత్తపథకాలకింద 1880 గృహాలు నిర్మిస్తారు.

కింపటి సీజనులో ఆయారాష్ట్ర ప్రభుత్వాలు మంజూరుచేసిన దాదాపు రు 5828 లేలు ఖర్చు అవుతుందని అంచనావేశారు. పారిశ్రామిక గృహనిర్మాణ పథకం (సబ్సిడైజ్) కింద యీరాష్ట్రాలకు ఋణాలు, సబ్సిడీలరూపంలో కేంద్ర సహాయం లభిస్తుంది.

ప్రపంచబ్యాంకునుండి 15 కోట్ల డాలర్ల అప్పు

భారత్ సంప్రతింపులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1; ఈ ఏడాది 150,000,000 డాలర్ల మొత్తంలో ఋణాలు తీసుకోటానికి భారత ప్రభుత్వం, ప్రపంచబ్యాంకుల మధ్య సంప్రతింపులు ప్రారంభమయ్యాయి.

ప్రపంచబ్యాంకు నిపుణులు కొంతమంది భారతదేశంలోని వివిధ జల విద్యుత్ ప్రాజెక్టులు, రేవులను సందర్శించి వాటి అవసరాలను పరిశీలించారు. తృతీయప్రణాళికలోని మొదటి ఏడాదిలో భారతదేశం జరిపిన అభివృద్ధిపై ఆర్థిక నివేదికను నిపుణులు తయారుచేస్తున్నారు.

ఈ నివేదికవల్ల పారిశ్రామిక మిత్ర రాజ్యాలు, బ్యాంకు అదనపు సహాయం చేయటానికి పిలిస్తుంది.

త్వరలో ప్రపంచ బ్యాంకునుండి ఋణ సహాయం లభించవలసియున్న ప్రాజెక్టులో ఒకటి మహారాష్ట్రలోని కోయినా విద్యుత్ ప్రాజెక్టు. ఈ ఒక్క ప్రాజెక్టులో 50,000,000 డాలర్లు యివ్వబడుతున్నాయని భావిస్తున్నారు. ఈ ద్రవ్యం ప్రాజెక్టులోని విదేశ ద్రవ్యావసరాలను తీర్చగలదు

ప్రపంచబ్యాంకు ఋణ సహాయంతో రేవుల పునర్వ్యవస్థీకరణ, ప్రాజెక్టుల అధునికీకరణ జరుపనున్నారు.

రాజ్యసభకు ఏలుగురు సభ్యుల నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: డా. పి. వి. రాజమన్నార్, డా. తారాచంద్, డా. గోపాలస్వామి, శ్రీ ఆర్. ఆర్. దివాకర్‌లను రాజ్యసభా సభ్యులుగా రాష్ట్రపతి నియమించినట్లు నేడు వెలువడిన అసాధారణ గెజెట్ ప్రకటించింది.

శ్రీ వార్కర్, శ్రీ తారాచందులతో నలుగురు రాజ్యసభా సభ్యుల పదవీకాలం నేటితో సమాప్తమైనందున పై నాలుగు స్థానాలకూ శాసన ఏర్పాటులు జరిగింది.

చెరుకు రైతులకు కేంద్రప్రభుత్వ హామీ

మిగులు చెరుకును తరుగు ప్రాంతాలకు తరలించే ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 30: చెరకుఉత్పత్తి దారుల ఉత్పత్తి సొమ్మును పంచదార ఫ్యాక్టరీలు సూటిగా వినియోగించుకునేట్లు చూచటానికి అన్ని ప్రయత్నాలూ చేయగలమనీ, చెరకు అదనంగా ఉన్న ప్రాంతాలనుండి చెరకు కొరత గల ఫ్యాక్టరీలకు చెరకును రవాణా చేయటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ పి. సుబ్బరాయన్ వనస్పతి, పంచదార శాఖల స్పెషల్ సెక్రటరీ కార్యాలయం ప్రకటించింది. ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర బీహార్, మద్రాస్, మైసూర్, మహారాష్ట్రాలలో అవసరపు చెరకు ఉన్నట్లు ఈ ప్రకటన పేర్కొంటింది.

సామర్లకోట ఫాక్టరీలో మిగులుచెరుకు

కేంద్రంతో వ్యవసాయమంత్రి సంప్రదింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 3: నిర్మాణంచిన కోటా పంచదార ఉత్పత్తి జరిగిన తరువాత ఫ్యాక్టరీలో మిగిలిన 5 వేల టన్నుల చెరుకును అమ్మటానికి సామర్థ్యం గల పంచదార ఫ్యాక్టరీకి అనుమతి ఇప్పించే విషయమై రాష్ట్రప్రభుత్వము కేంద్రముతో సంప్రదిస్తున్నట్లు తేలుస్తున్నది.

కాకినాడ శాసనసభ్యుడు శ్రీ కుడుముల్ల ఇస్మయిల్ నిన్న వ్యవసాయమంత్రి శ్రీ ఎ. జులరాయిరెడ్డిని కలుసుకొని ఈ విషయంగూర్చి విన్నవించారు.

అమ్మకాలు లేకుండా మిగులు చెరకును అమ్మటానికి ఫ్యాక్టరికి అనుమతి ఇప్పించుటకు వ్యవసాయమంత్రి సూచనున్నట్లు శ్రీ ఇస్మయిల్ తెలియజేశారు

షాపు గుమాస్తాల చట్టం

సమగ్రశాసనంచేయనున్నట్లు కార్మికమంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 1; ఈనాటి శాసనసభా సమావేశములో షాపు గుమాస్తాలకు సంబంధించి ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలు రెంటికీ వర్తించే సమగ్ర శాసనమును తీసుకొనినాదలచినట్లు రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ బి. వి. సుబ్బయ్యగారి నేడు చెప్పారు.

హైదరాబాదు గుమాస్తాల సంఘం ప్రాతిపదికన పత్రికలకు సమాధానమిస్తూ శ్రీ సుబ్బయ్యగారి పై విషయం వెల్లడించారు. సమావేశానికి ఆంధ్రప్రదేశ్ నుంచి రాజాలు, సంస్థల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ పెండెం జానుదేవ అధ్యక్షత వహించారు.

గుమాస్తాల ఇబ్బందులు కార్మికశాఖ గూర్చి ప్రభుత్వానికి తెలుసునని చెప్పి కష్టపడి పనిచేయవలసిందిగా గుమాస్తాలకు శ్రీ సుబ్బయ్యగారి సలహా ఇచ్చారు.

అంతకు పూర్వము శ్రీ కుసుంద్ర కృష్ణ, సమగ్రశాసనమునేని లోపమున కార్మికమంత్రి వృద్ధికి తీసుకొని వచ్చారు.

కాంగ్రెసు తరుపిపక్ష పార్టీ నాయకుడు శ్రీ జయాచారి జనకమత్రియుగా వుండివలసిందిగా గుమాస్తాలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెసు, కాంగ్రెసు ప్రభుత్వాలు ఎల్లప్పుడు కార్మికులను జులపకుండునారని, ప్రస్తుత కార్మికమంత్రి శ్రీ సుబ్బయ్యగారి హయాంలో కార్మికులు కలవరపడవలసిన అవసరంలేదని అన్నారు.

చిన్న మోటారుకార్ల తర్కాగారం

మూడవ ప్రణాళికలో పథకం మంజూరు; షా వెల్లడి

కాంచి, మార్చి 30: మూడవ ప్రణాళికా కాలంలో చిన్న మోటారుకార్ల యంత్రాగార స్థాపనకు సంబంధించిన పథకం మంజూరు కావచ్చునని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయ్ షా సూచించారు.

ఈ పథకం అమలుజరుపబడిన తరువాతనే, యీ యంత్రాగారాన్ని ఎక్కడ నెలకొల్పేదీ పరిశీలించడం జరుగుతుందన్నారు.

భారీ యంత్రాల కర్మాగారము, పారిశ్రామిక ఫోర్జు కర్మాగారాల స్థాపనతో ప్రముఖ పారిశ్రామిక నగరాలలో ప్రముఖస్థానం ఆక్రమించుకుంటుందని నిన్న యాక్టుకు విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ షా వ్యక్తంచేశారు

ఇంక్ అనకండి...
క్వింక్
అని అడగండి!
పార్కర్ క్వింక్ పార్కర్-X ను గరిష్టంగా పోషించేందుకు పైనా తక్కువగా, రాసాడుతుంది.
పెలికాన్ కంపెనీ లిమిటెడ్
బొంబాయి



అనాసిన్

అందలి నాలుగు ఔషధములతో నొప్పి నివారణకు చాలా మేలైనది

1. అనాసిన్ నొప్పిని అతివేగముగా నివారించును. అనాసిన్. వైద్యుని సురక్షితమైన ఔషధ నిర్ణయమువలె వైజ్ఞానికంగా కూర్చబడిన అందలి నాలుగు మందులతో, తల నొప్పి, జలుబు, జ్వరము, పళ్లు నొప్పి, ఒళ్లు నొప్పులను అతి వేగముగాను, పూర్తిగాను, నివారించును.
2. అనాసిన్ వరముల బోర్లను శమనవరచును. అనాసిన్ వరముల మిశ్రమము దాలాగుణవంతంగా పనిచేసి మీకు హాయిగా విశ్రాంతి నిచ్చును.
3. అనాసిన్ వీరసమును పోగొట్టును. అనాసిన్ నొప్పి అనంతరం తరుచుగా వచ్చుచుండు వీరసమును పోగొట్టును.
4. అనాసిన్ జ్వరమును తగ్గించును. అనాసిన్ మాత్రమందు క్వినైన్ చేర్చుటవల్ల అది జ్వరమును తగ్గించి దగిన సంపూర్ణ మిశ్రమమైయున్నది.

ఆరోగ్యకరంగా మీలు చేయుటకు పక్క పెట్టెలో పొట్టలో ఉంచుము

2 మాత్రలు
13 నుపై మాత్రమే



Registered User GEOFFREY MANNERS & CO LIMITED



గంటల పంచాంగం

శ్రీ ప్లవనామసంవత్సరం ఫాల్గుణమాసం అమావాస్య బ॥ అమావాస్య ఏప్రిల్ 4 బుధవారం ఉ॥ అమావాస్య రా. 1-16; ఉత్తరా భాద్ర సా. 6-1; శేషవర్జ్యం 6-44 తు॥ వర్జ్యం శే. 4-39 అ. శ్రీ శుభకృన్నామ సం॥ చైత్రమాసం. శు॥ పాడ్యమి ఏప్రిల్ 5 గురువారం గు॥ పాడ్యమి రా. 9-50; శేషతి వ 3-17; శేషవర్జ్యం 6-3 తు॥

ఆంధ్రపత్రిక

ఒకరోజుకని యొకరింటిన
పరకర తుప్రియము తన కుటుంబపరకను జా
పాడుటకు పని పేడుటకునికి
కరాయణము పరమపరమ్మపరకముం శెల్లన్.
(సుభాషితరత్నము)

శ్రీ ప్లవనామసంవత్సరం ఫాల్గుణమాసం అమావాస్య బుధవారం

సింగరేణి గనులు

సింగరేణి బొగ్గు గనులను రాష్ట్రప్రభుత్వం అధికారం కిందనే వుంచాలని, వాటి వాటాధనాన్ని పెంచి అందులో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల వాటాల జామాపాను ఇప్పటివలెనే వుంచాలని, గనుల అభివృద్ధికి అవసరమైన పెట్టుబడి సుమారు 14 కోట్ల రూపాయలవరకు కేంద్రం అప్పుగా ఇవ్వాలని రాష్ట్ర మంత్రివర్గంచేసిన నిర్ణయం సముచితంగాను, రాష్ట్రావసరాలకు అనుపైనదిగాను వుంది. కేవలం సింగరేణిలోనేకాదు; నూజివీడు ప్రాంతాలలో కూడా బొగ్గు గనులు వున్నవనే సూచనలు పరిశోధనలవల్ల తెలియవచ్చినందున, బొగ్గుగనుల అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వానికి తగిన అవకాశం, అనుభవం తప్పకుండా కావాలి. రాష్ట్రంలో బొగ్గు గనుల అభివృద్ధికృషికి సింగరేణి గనులు కీలకమైనవి కాగలవు. అదృష్ట్యా ఇవి రాష్ట్రప్రభుత్వం అధికారంకిందనే వుండడం అత్యవసరం.

మరొక విషయం. ప్రణాళికల పేరుతో కేంద్రప్రభుత్వం విచిత్రమైన యోచనలుచేస్తూ, ఆచరణలో విపరిణామాలు తెచ్చే విధానాలను అమలుజరుపుతూ వుంది. కేవలం ఇరిగేషన్, విద్యుచ్ఛక్తివంటి వాటిని అభివృద్ధి చేయడానికే రాష్ట్రప్రభుత్వాల అధికారాలు పరిమితమై వుండాలన్నట్టు వ్యవహరిస్తూవున్నది. రాష్ట్రాలలోని పరిశ్రమలు, పారిశ్రామికులు తమకు కావలసిన బొగ్గు, ఇనుమువంటి ముడిపదార్థాలనప్పయికి తమవద్దకు రావాలనేధోరణినికనబరుస్తున్నది. ఈ విషయాలలో రాష్ట్రప్రభుత్వాలను నిస్సహాయ స్థితిలో వుంచుతున్నది. కాని సింగరేణి బొగ్గు గనులు వంటివి రాష్ట్రాల అధికారం కింద అభివృద్ధి పొందినప్పుడు, అలా అభివృద్ధికి అవకాశమిచ్చినప్పుడు బొగ్గు నప్పయిలలో ఇప్పు డేర్పడిన విషమ పరిస్థితులవంటివి ఇకముందు ఏర్పడే అవకాశం ఎంతమాత్రం వుండదు. ఈ దృష్ట్యా కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన అభ్యర్థన సముచితంగానే వుంది. ఈ మధ్యనే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కూడా ఇలాంటి సూచననే కేంద్రానికి చేసివుండడం గమనార్హం.

అదీకాక భారత ప్రభుత్వ పారిశ్రామిక విధానంలో ఈ మధ్య కొన్ని మార్పులు వచ్చాయి. విమాన సర్వీసులు, నౌకావాణిజ్య సంస్థలు, ఎరువుల కర్మాగారాలు, నూనె గనులు వంటివి ప్రత్యేకపద్ధతులు కంపెనీల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తున్నది; కోట్లకొద్ది రూపాయలు ఆకంపెనీలకు అప్పుగా ఇచ్చి వాటిని ప్రోత్సహిస్తున్నది. అలాంటప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సింగరేణి బొగ్గు గనుల వంటి వాటిని నిర్వహించడానికి సిద్ధపడుతూ వుంటే కేంద్రం ఎందుకు అంగీకరించకూడదు? అప్పులు ఎందుకు ఇవ్వరాదు? ప్రయివేటు కంపెనీల మీద వున్న నమ్మకం తన రాష్ట్ర ప్రభుత్వం మీద ఎందుకు వుండరాదు?

అదీగాక సింగరేణి బొగ్గు గనుల అభివృద్ధి కేవలం ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే కాదు, దక్షిణ భారతదేశం మొత్తానికే అవసరం. కనుకనే వాటి అభివృద్ధికి అవసరమైన అప్పును, వాటి వాటాధనం పెంచడానికి అనుమతిని ఇస్తూ వాటి నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వం కిందనే వుంచడానికి భారత ప్రభుత్వం నమ్మతించడం సర్వవిధాలా శ్రేయస్కరం.

ఓ వాసీ వాదన

ప్రజాస్వామ్య మనేది - నిరంతర జాగరూకత లేకపోతే ప్రమాదకర శక్తులను కూడా పెంచుతుంది. చివరకు ప్రజాస్వామ్యానికే మృత్యు తెచ్చే పరిస్థితులను కల్పిస్తుంది. అఖండ భారతదేశంలో ముస్లింలీగు సృష్టించిన చరిత్రే అందుకు నిదర్శనం. స్వాతంత్ర్య సంసిద్ధి అనంతరం, మన పొరుగునవున్న పాకిస్తాన్ ఏర్పరచిన వాతావరణం దీనికిసాక్షి. పదిహేను సంవత్సరాలు స్వాతంత్ర్యం అనుభవించిన తర్వాత హైదరాబాదులో ఇంకా నామమాత్రంగా నిలిచివున్న ముజ్లిస్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ సంస్థ ఉనికి కూడా ఈ కోవకు చెందినదే.

దీని అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ వహీద్ ఓవాసి మొన్న తమ వార్షికసభలో ప్రసంగిస్తూ విపరీతమైన కోర్కెలు కోరారు. జనాభానుబట్టి రాష్ట్ర శాసన సభలలోను, పంచాయతీలలోను ముస్లింలకు స్థానాలు కేటాయించాలట. షెడ్యూల్ కులాలకు చేసినట్లే ముస్లిములకు కూడా సీట్లు రిజర్వు చేయాలట. భారత రాజ్యాంగరీత్యా తమకు గల హక్కులు పొందడానికి ఎలాంటి పరిణామాలకైనా లెక్కచేయక ప్రశాంత పద్ధతిలో తమ పోరాటాన్ని కొనసాగించగలరట. ఈ ప్రసంగం ధోరణి చూస్తే, వీరు చరిత్రను విస్మరిస్తున్నట్టు కనిపిస్తూవుంది. వీరి కోరికల స్వభావాన్ని గమనిస్తే వీరిని పాకిస్తానీ తత్వం ఇంకా వదలనట్లే స్పష్టమౌతున్నది. ఇలాంటి వాదనలను పాకిస్తాన్‌లో నివశిస్తున్న హిందువులు కూడా చేస్తే, వారికి ఎలాంటి సమాధానమిస్తున్నారో ఇక్కడ అదే సమాధానం ఇవ్వకపోవడం అక్కడ ఇలాంటి ఉద్యమం సాగిస్తే ఎలాంటి చర్యలు తీసుకుంటారో అలాంటివి ఇక్కడ కూడా తీసుకొనక పోవడం ఇలాంటిశక్తులు దేశంలో తలెత్తడానికి కారణమని భావించవలసి వస్తున్నది.

భారత రాజ్యాంగంలో హామీ ఇచ్చిన ప్రకారం దేశంలోని అన్ని తెగలవారు సమాన ప్రతిపత్తితో జీవించవచ్చు; హక్కులను అనుభవించవచ్చు. అందువల్లనే ఈమధ్య జరిగిన ఎన్నికలలో, అన్ని పార్టీలలోను ముస్లింల ప్రతినిధులు పోటీలు చేశారు. కొందరు గెలిచారు. కొన్ని నియోజకవర్గాలకు కూడా నియమితులైనారు; అవుతున్నారు. పాకిస్తానీ తత్వం వంటబట్టినవారు భారత రాజ్యాంగం మనకూర్చిన హక్కులను ఇలా అనుభవిస్తున్నారు; భారతీయులతో భాగస్వాములు అవుతున్నారు. కాని ఒక ప్రత్యేకపద్ధతుంగా ఏర్పడి, హైదరాబాదు నగరంలో పూర్తిగా ఓడిపోయిన ముజ్లిస్ సంస్థకుమాత్రం ఇది విరుద్ధంగా కనిపిస్తున్నది. వికృతమైన వాదనలను చేస్తున్నది. తాను, తన ప్రతినిధులుమాత్రమే ముస్లిములకు నిజమైన ప్రాతినిధ్యం వహించగలమని వాదిస్తున్నది. అంటే తన నిజస్వరూపాన్ని, పాకిస్తానీ తత్వాన్ని బయటపెట్టుకున్నది. ఈ ధోరణి మనలను ఎంతగా నష్టపరచిందీ ముస్లింలీగు ద్వారానేకాక, రజాకార్ ఉద్యమంద్వారాకూడా భారతీయులు, ఆంధ్రులు అనుభవించారు. కనక ఈముజ్లిస్‌సంస్థను దాని వాదనలను నిరాకరించడంతో సరిపోదు. దాని చర్యలను ప్రభుత్వం జాగ్రత్తగా ఒక కంటకనిపెట్టి వుండడంకూడా రాష్ట్రశ్రేయస్సుకు అవసరం.

అర్జెంటీనా కొత్తప్రభుత్వం

ప్రాండ్‌జీని తొలగించిన సేనానులకు స్థానం

బ్యూనస్ ఐర్స్, ఏప్రిల్ 3: అరెంటైనా అధ్యక్షుడు జోస్ మారియా గ్వాడోలిన కొత్త మంత్రివర్గ సభ్యులపేర్లు ప్రకటించాడు.

జనరల్ మారియో ఫర్లాంగ్ కారిరాస్ యుద్ధశాఖ మంత్రిగానూ వైస్ అడ్మిరల్ గాస్టన్ క్లెమెంట్ నావికాదళ మంత్రిగానూ ఎయిర్ ఫోర్స్ జనరల్ జార్జి రోజాస్ సిల్వేరా వైమానికబల మంత్రిగానూ నియమితులైనట్టు యీ సందర్భంలో విలుపడ్డ అధికార ప్రకటన పేలడించింది.

క్లెమెంట్, సిల్వేరాలు ఉభయులూ ఈజీ అధ్యక్షుడు ఫ్రాండీజీ ప్రభుత్వంలో సూచనా యిచ్చే పదవుల్లో ఉండి క్రిందటిరోజులో ఆయనను తొలగించిన విప్లవానికి పాల్పడ్డారు. ఫ్రాండీజీ తుదివరకు పోరాటం:

పెరానిస్ట్‌గవర్నర్ సృష్టికరణ

మార్చి 18 నాటి ఎన్నికల్లో కాకుండా గెల్చుకున్న స్థానాలను ఆక్రమించటానికి తుదివరకు పోరాటం సాగిస్తానని పెరానిస్ట్ పార్టీ టిక్కెట్టుపై బ్యూనస్ ఐర్స్ గవర్నరుగా ఎన్నికయిన అయిన ఆండ్రెస్ ఫ్రాంబిని తేడిక్కడ స్పష్టంచేశాడు.

ప్రధాని ఆరోగ్యస్థితి త్వరగా కోలుకుంటున్నట్లు వైద్యుల వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3: ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ పుదయం నుంచి జ్వరంతో బాధపడుతున్నారని, ప్రధాని పుల్లారావుగా కల్పించారు. త్వరగా కోలుకుంటున్నారు.

ఉదయం జరిగిన వార్తాపత్రికలను తిరగేసారని కొన్ని అధికారపత్రికలకు కూడా పరిశీలించారని తెలుస్తున్నది.

ప్రధాని నేడు విశ్రాంతి తీసుకుంటారు. నేటి కార్యక్రమాలన్నీ రద్దు చేయబడ్డాయి.

ఘనానుంచి లెఖనీస్ వర్తకుల బహిష్కారం

అక్రా, ఏప్రిల్ 3: కరెన్సీ, బంగారం, వజ్రాలు, పెద్దఎత్తున డొంకరవ్యాపారం చేస్తున్న నేరానికి అనేకమంది ప్రముఖ లెబనీస్ వర్తకులను కాలుమందిని ఘనానుంచి పంపివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 28 మంది అరెస్టయారు అయితే వీరి ఆస్తులు జప్తు చేయటంలేదు

కూడా నియమితులైనారు; అవుతున్నారు. పాకిస్తానీ తత్వం వంటబట్టినవారు భారత రాజ్యాంగం మనకూర్చిన హక్కులను ఇలా అనుభవిస్తున్నారు; భారతీయులతో భాగస్వాములు అవుతున్నారు. కాని ఒక ప్రత్యేకపద్ధతుంగా ఏర్పడి, హైదరాబాదు నగరంలో పూర్తిగా ఓడిపోయిన ముజ్లిస్ సంస్థకుమాత్రం ఇది విరుద్ధంగా కనిపిస్తున్నది. వికృతమైన వాదనలను చేస్తున్నది. తాను, తన ప్రతినిధులుమాత్రమే ముస్లిములకు నిజమైన ప్రాతినిధ్యం వహించగలమని వాదిస్తున్నది. అంటే తన నిజస్వరూపాన్ని, పాకిస్తానీ తత్వాన్ని బయటపెట్టుకున్నది. ఈ ధోరణి మనలను ఎంతగా నష్టపరచిందీ ముస్లింలీగు ద్వారానేకాక, రజాకార్ ఉద్యమంద్వారాకూడా భారతీయులు, ఆంధ్రులు అనుభవించారు. కనక ఈముజ్లిస్‌సంస్థను దాని వాదనలను నిరాకరించడంతో సరిపోదు. దాని చర్యలను ప్రభుత్వం జాగ్రత్తగా ఒక కంటకనిపెట్టి వుండడంకూడా రాష్ట్రశ్రేయస్సుకు అవసరం.

జెనీవాలో ప్రతిష్టంభన

బాధ్యత అమెరికాదేనని జోరిన్ విమర్శ

జెనీవా, ఏప్రిల్ 3: కొన్ని పరిశీలనలతో అణ్వాయుధపాటవపరీక్షలు కొనసాగించేందుకు అమెరికా ముందే నిర్ణయించి నిరాయుధీకరణ సమావేశపు ప్రతిపత్తి అర్థంగా పరిశీలించిన సోవియట్ ప్రతినిధి శ్రీ వాలెరియన్ జోరిన్ నేడు నిరాయుధీకరణ మహాసభలో పేర్కొన్నారు. అణ్వాయుధ పాటవపరీక్షల నిషేధ సమస్యను మినహాయించి మహాసభలో ప్రతిష్టంభన తెచ్చేందుకు పాశ్చాత్య రాజ్యాలు యత్నిస్తున్నవని కూడా ఆయన ఆరోపించారు.

అణ్వాయుధ పరీక్షానిషేధ సమస్యపైన, అణుబాయిలీ కేంద్రాల స్థాపనపైన నిరాయుధీకరణ మహాసభలో సమగ్ర చర్చ నేడు ప్రారంభమైంది.

పరీక్షానిషేధ ఒప్పందం అమలు సందర్భంలో రహస్య పరీక్షలు కనుగొనడానికి వివిధదేశాలకు ఉన్న సాధన సంపత్తి చాలనవని పాశ్చాత్యరాజ్యాలు ఈ వరకు ఒప్పుకొని ఇప్పుడు మాట తప్పుతున్నవి కన్నారు.

ఏమ్. జె. దేశాయ్ విచారం

భారత ప్రతినిధి శ్రీ ఎమ్. జె. దేశాయ్ మాట్లాడుతూ అణ్వస్త్రాలు పొందివున్న రాజ్యాలమధ్య ఎటువంటి సంప్రదింపులు జరగనందున, ముగురూ ఎడముఖం పెడముఖం పెట్టవున్నందుకు ఆశ్చర్యం వ్యక్తపరిచారు.

భారతీయ అణుబాయిలీతోపాటు మరికొన్ని ఏర్పాట్లను రష్యా, అంతర్జాతీయ అణుబాయిలీలో కొన్ని మినహాయింపులను పాశ్చాత్య రాజ్యాలు సూచించదగునని ఆయన సూచన ప్రాయంగాతోచారు.

మేఘాలయ గవర్నరుగా నియమితులైన శ్రీ అనంతశయనం.

మహారాష్ట్ర గవర్నరుగా నియమితులైన డాక్టరు సుబ్బరాయన్.

కంట్రోలు తొలగించిన తర్వాత చక్కెర అమ్మకం పెరుగుదల

నిల్వల సరుబాటు: మరికొన్ని దేశాలకు ఎగుమతి చేయటానికి ప్రభుత్వ ప్రయత్నం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: కడదేశంలో చక్కెరపై కంట్రోలు తొలగింపబడిన దగ్గరనుంచి స్వదేశంలో చక్కెర అమ్మకం క్రమంగా పెరుగుతున్నది. ఈ ఏడాది ఈ పెరుగుదల ఇంకా ఎక్కువగా వుంటుందని భావింపబడుతున్నది.

ఈ ఏడాది 21 లక్షల మెట్రిక్ టన్నుల చక్కెర అమ్మడమౌతుందని ఆశిస్తున్నారు. ఇది గతంలోకన్నా 15-20 శాతం ఎక్కువ.

చక్కెర నిల్వలకల్ల ఏర్పడినపరిస్థితి కొంత స్వదేశంలో అమ్మకం పెరగటం వల్ల మరికొంత చక్కెర ఎగుమతులు ఎక్కువచేయటంవల్ల సద్దుకున్నది.

కేవలం 70,000 టన్నుల చక్కెర ఎగుమతి చేయటానికి అచటినుండి ఎరువులు దిగుమతి చేసుకోవటానికి భారత ప్రభుత్వం ఇటీవల రెండు ఆర్డర్ల ఇప్పందాలు చేసుకున్నది.

అమెరికా, మలయా, బర్మా వల్పను ఆసియా రాజ్యాలకు ఎగుమతులను ఎక్కువచేయటానికి ప్రయత్నించడమే గాక భారతప్రభుత్వం ఇంతవరకు చక్కెరను ఎగుమతి చేయని రాజ్యాలకు చక్కెర ఎగుమతిచేసే విషయమై ప్రయత్నాలు సల్పుతున్నది.

అమెరికా వ్యవసాయ సరకుల నిల్వలు దిగుమతి చేసుకునే రాజ్యాలనుండి చక్కెర దిగుమతి చేసుకుంటూనని అమెరికా చేసిన ప్రతిపాదనను భారతప్రభుత్వం పరిశీలిస్తున్నది.

అమెరికాకు చక్కెర ఎగుమతిని ఎక్కువచేసే అవకాశాలను పరిశీలించటానికి భారత చక్కెరమిల్లుల సంఘాధ్యక్షుడు, శ్రీ డి. డి. పూరీ అమెరికా వెళ్లుతున్నారు.

ఈ ఏడాది ఎగుమతికి కేంద్రప్రభుత్వం అంతవరకు 1 లక్షటన్నుల చక్కెరను మంజూరు చేసింది. అందులో 76,000 టన్నుల అప్పుడే ఎగుమతి కాబడ్డాయి.

ఈ ఏడాదికి అదనపుకోటా సమస్యగా తెంగా పెంచబడుతుంది.

కంట్రోలు తొలగింపబడ్డాక దేశంలో చక్కెర ధరలుస్థిరంగానే వున్నాయని తెల్పబడింది. కాన్పూరు వంటి మైన రకాల ధరలు ఇటీవల కొద్దిగా ఎక్కువయ్యాయి. తక్కువ రకాల చక్కెర ధరలు హఠాత్తుగా దిగిపోవటం అరిపోయింది. ఇందుకు చక్కెరను మార్కెటులోకి క్రమబద్ధంగా విడుదల చేయటమే కారణం.

1961 లో భారత్ మొత్తం 268 లక్షల టన్నుల చక్కెరను ఎగుమతి చేసింది. అంతకుముందు 18 కోట్ల విదేశీద్రవ్యం లభించింది.

ఏప్రిల్ 16 న తృతీయ లోక్‌సభ ప్రథమ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: తృతీయ లోక్‌సభ ప్రథమ సమావేశం ఏప్రిల్ 16 న తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభం కాగలదని లోక్‌సభా కార్యాలయం నేడొక పత్రికా ప్రకటన చేసింది.

బొంబాయి మేయరుగా కాంగ్రెసు సభ్యుడి ఎన్నిక

బొంబాయి, ఏప్రిల్ 2: 1962-63 సంవత్సరానికి బొంబాయి పురపాలక సంఘ మేయర్‌గా శ్రీ నగీన్‌దాస్ ఎన్. షా (కాం) ఎన్నికైనారు.

సంయుక్త మహారాష్ట్ర సమితికి చెందిన కమ్యూనిస్టు సభ్యుడు, శ్రీ ఎం. ఎస్. ముస్తీ తో జరిగిన ముఖాముఖి పోటీలో శ్రీ షా 86 వోట్ల తేడాతో గెలుపొందారు

పురపాలక సంఘంలో 131 మంది సభ్యులున్నారు

'రాజకీయాలను రక్షణ బలాలలో చొప్పించరాదు'

బర్మా, పాకిస్తాన్ల సంఘటనలనుండి గుణపాఠం నేర్చుకోవాలని మీనన్ హెచ్చరిక

బెంగుళూరు, ఏప్రిల్ 3: "రక్షణబలాలను రాజకీయాలతో కలుషితం చేయడం అపచారమని అట్టి ప్రయత్నాలు జరుగరాదని శ్రీ కృష్ణమీనన్ నేడిక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

"పాకిస్తాన్, బర్మాలాంటి దేశాల్లో జరిగిన సంఘటనలు మనకి గుణపాఠాలు కావాలని రక్షణబలాలు వ్యవస్థ పార్లమెంటు అధీనంలో వుంచేటట్లుగా చూడటమే మన కర్తవ్యం కావాలని" ఆయన కాంగ్రెసు కార్యకర్తలకు చెప్పారు.

"కాంగ్రెసు పార్టీలో వుంటూనే రహస్య వ్యతిరేక ప్రచారాలకు చేసినవారున్నారు, ఇటీ విద్రోహకరకాలకు యాపుమాపాలి. కాంగ్రెసు దేనుక స్థాయిలోనే పటిష్టం చేయాలి" అని ఆయన ఉద్బోధించారు.

"పరిశ్రమాభివృద్ధి అవుతున్న సమయం గమనించాల్సింది ఒక పరిశ్రమ ప్రభుత్వ యాజమాన్యంలో వున్నదో, ప్రయివేటుసంస్థయా అని గాక ఆ పరిశ్రమ ప్రజాహితం కలగజేస్తున్నదా అన్నది గమనించాలి. దేశంలో నేడు స్వార్థలాభాలకు తావులేదు. జాతీయసంపద పెరిగేదుందిలో సరిగ్గా కావడం లేదు, ప్రభుత్వ పెట్టుబడిదారీ సంగతి లేదు. ఏమంటే అది ప్రజల సత్యాధిపత్యమే అవుతుంది కనుక" అన్నారు శ్రీ కృష్ణమీనన్.

చైనా పార్లమెంటు రహస్య చర్చలు

పెకింగ్, ఏప్రిల్ 2: వారం రోజులక్రితం ప్రారంభమైన పార్లమెంటు రహస్య సమావేశం ఇంకా అలాగే జరుగుతోంది. పార్లమెంటు ఎమి చర్చిస్తున్నదో. ఎప్పుడు సమావేశం సమాప్తమవుతుందో ఏమీ తెలియటంలేదని అది కార వర్గాల వారు అన్నారు

అమెరికా యుద్ధ సన్నద్ధత

పరీక్షించుకొనేందుకు భారీయెత్తున ప్రయత్నం

వాషింగ్టన్, ఏప్రిల్ 3: యుద్ధానికి ఎంత సన్నద్ధమై వున్నదీ పరీక్షించుకొనేందుకు అమెరికా నిన్న ఒక 'ప్రయత్నం' ప్రారంభించింది.

టెక్సాస్‌లోని హుడ్ కోటవద్ద జరుగుతున్న ఈ 'ప్రయత్నం'లో కీలక పేజా, విమానదళ, పటాలాలు పాల్గొంటున్నాయి. ఈ పేజా, పటాలాలు నిజమైన యుద్ధ, ఆయుధ సామగ్రితో పాల్గొంటున్నాయి.

ప్రపంచంలో ఏ మూలనైనా జరిగే ప్రమాదానికి సరిఅయిన ప్రతిఘాతానికి అమెరికా ఎంతసేపట్లో ఎంత త్వరితంగా పంపి తోడ్పడగలదో తేల్చుకొనేందుకే ఈ ప్రయత్నం.

నేపాల్ విప్లవకారుల్లవద్ద చేతిబాంబులు

భారత్‌లో తయారైనవని ఖట్మాండూ ఆరోపణ

ఖట్మాండూ, ఏప్రిల్ 3: విప్లవకారులు శ్రీ బి. పి. కోయిరాలా, రెండు నేపాల్ కస్టమ్స్ చౌకీలమీద జరిపిన దాడిలో ఒక బాంబు ధ్వంసమైనట్లుగా చేసినట్లు నేపాల్ రేడియో రేడియో ప్రకటన చేసింది. ప్రజలు యీ విప్లవకారులనుంచి రెండు చేతి బాంబులను స్వాధీనం చేసుకున్నారని నూ యీ రేడియో చెల్లడించింది.

భారతదేశంలో ఖట్మాండూ సమీపాన 'జాతీయ విద్రోహ శక్తులు' రెండు కస్టమ్స్ చౌకీలమీద జరిపి, భారతదేశంలోనే వుంటూ పారిపోయారని స్థానిక వార్తాసంస్థద్వారా ప్రచారం చేసిన యీ వార్తలు ఆరోపించాయి.

విప్లవకారులవద్ద పట్టుబడ్డ చేతి బాంబులు భారత ప్రభుత్వ యాజమాన్యంలోని కర్మాగారాలలో తయారు చేయబడ్డాయని నూ ఆరోపించబడ్డది.

లేఖలు

వయోవృద్ధులకు జీవనభృతి

అర్యా, 75 సంవత్సరముల వయస్సు మీరి, నిరాధారులుగా వుండేవట్టి వృద్ధులకు నెలకు 15 రూపాయల చొప్పున జీవనాంతమువరకు జీవనవృత్తి ఇచ్చుటకు గవర్నమెంటు నిశ్చయించుకొన్నదనియు, కొందరనివారు తమ అర్హతలను చూపుతూ దరఖాస్తులు పెట్టుకున్నట్లు పేపర్లలో చదివాను. ఇదివరకే మంజూరు చేయబడినవారు తమ పేర్లు కలరనియు, మీ పత్రికలో ఎలా కనులకు కొద్దిరూపాయల క్రితమే ప్రకటించబడియుండెను. నేను 83 సంవత్సరముల వయస్సుగలిగి, భార్యగాని సంతానము గాని లేనట్టి ఏకాకినియు, నిరాధారుడనియు జీవనభృతి ఇప్పించమని తాడిపర్తి లక్షసిద్ధారావుగారి దరఖాస్తు సంపుటిలోగా, "ఉచితముగా భృతి కుంటూరు చేయుటకు చట్టములేదు" అని నా అర్జీ వారము చేయబడినది. మరి పత్రికలో ప్రకటన యదార్థము కాదా? ఓట్లకుముందు చేయబడిన ఇట్టి ప్రకటన ఉద్దేశ్యము ఏమిగా యుండవచ్చును?

గొల్లపెద్ద ఓబయ్య,
(చీమలపాడుపల్లె, అనంతపురంజిల్లా).

* * *

ఐస్తిలలో మధ్యతరగతి ఇండ్ల కేటాయింపు సమస్య

అర్యా, స్వల్పజీతభత్యగలతధ్యతరగతి వారికి, హైదరాబాదు కార్పొరేషన్ లో మ్యునిసిపాలిటీ కట్టిన చిన్న యిండ్లు సుమారు 80 వాయిదాల పద్ధతిపై, దాని మూల్యాన్ని చెల్లించేవారికి కేటాయింపు చేయబడతవని, మ్యునిసిపల్ కమీషనరు ఒక ప్రకటన చేశారు. 31-3-62 తేదీ లోపున దరఖాస్తులు పంపాలి. దరఖాస్తు ఫారంలో అభ్యర్థి తన జీతమును, మ్యునిసిపల్ కమీషనరు చేతనాని, ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసరుచేతనాని, లేక జిల్లా మేజిస్ట్రేటుచేతనాని, దృవపరచవలెనని తెలియచేసి జీతమును తీసుకుని, భారం నింపి, జీతమును 'సర్టిఫై' చేయించుటకు, మ్యునిసిపల్ కమీషనరును అభ్యర్థించాను. నా అభ్యర్థనను నిరాకరించారు. మ్యునిసిపల్ కమీషనరుకు ధృవపరిచే అధికారం యిస్తూ, దరఖాస్తు ఫారంలో ప్రభుత్వం ఎందుకు ఉదాహరించాలో నాకు అర్థంకాలేదు. తగిన ఆధారాలు చూపుతున్నప్పుడు, కాని "సర్టిఫై" చేయనంటూ, మ్యునిసిపల్ కమీషనరు తిరస్కరించటం న్యాయవిరుద్ధంగా లేదు. ఇహ పోతే, ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసరుచేత సర్టిఫై చేయించాలి. మధ్యతరగతి స్వల్ప ఆదాయంగల వ్యక్తులు, ఎంతమంది "ఇన్‌కమ్‌టాక్సు" చెల్లిస్తున్నారు? మాటికి 95 మందికి-యీ తరగతివారికి, ఇన్‌కమ్‌టాక్సు చెల్లించే అదాయం ఉండదు. అందువల్ల దరఖాస్తుఫారంలో ఉదహరించిన ఆదాయాన్ని ఆయన ధృవపరచరు. ఇహ పోతే ఆఖరి దిక్కు జిల్లామేజిస్ట్రేటు. వీరిని సమీపించటానికి "వైకుంఠపాళీ" ఆట ఆడవలసిందే. గ్రామ ముఖచిత్రం, ఆ తరువాత రెవిన్యూ ఇన్‌స్పెక్టరు, ఆపైన తాబూకా తహసీల్దారు, దరఖాస్తుదారు ఆదాయాన్ని ధృవపరుస్తూ, సర్టిఫై చేస్తే, అప్పుడు జిల్లా మేజిస్ట్రేటు సంతకం అవుతుంది. మధ్య చబు దొరికితే, రెవిన్యూ ఇన్‌స్పెక్టరు దొరకరు. కాత్రింబుగట్లు తిరిగి తిరిగి, యీ యిద్దరి సంతకాలు చేయిస్తే తహసీల్దారు దొరకరు. వారి దర్శనం లభించటం కష్టం. ఇన్ని సంతకాలు చేయించుకుని జిల్లామేజిస్ట్రేటు దర్శనానికి వెడితే, వారు ఏ కార్యాంపులోనో వుంటారు. కొత్తగా పుణ్యకాలం మించిపోతుంది. ఇదీ జరుగుతున్న తంతు. మధ్యతరగతివారికి ఇట్టి కేటాయింపు సందర్భంగా, యీ 'వైకుంఠపాళీ' ఆట అంతర్యం ప్రభుత్వం చెప్పాలి.

ఒక పౌరుడు (కాకినాడ)

* * *

పరిశ్రమలకు రాష్ట్రంలో ప్రోత్సాహలోపం

అర్యా, తెలుగు పైకోర్టుకు చేయవలెనని సంకల్పించిన నా రెపరో నాకు తెలియదు. వారితిరిపూ నేను వాదించడంలేదు. కాని మన ముఖ్యమంత్రి వారినిగురించి చేసిన ప్రకటన పరిశ్రమల దృష్ట్యా అందరకు నిస్పృహ గలుగజేసినది. మన రాష్ట్రంలోంటె కనుకబడిన రాష్ట్రాలు జన్మనిచ్చి సంతృప్తి పొందటం కంటె మన పొరుగుకే ఉన్న రాష్ట్రం, కొద్దికాలం క్రిందటివరకు మనలో కలిసి యున్న ప్రాంతంలో పోల్చుకొని మన రాష్ట్రం యెందుకు వెనుకబడినది, ఇంకా ఎంత వెనుకబడి పోతున్నది అని తెలుసుకోడం మంచిది. పరిశ్రమలకాలక తగిన ప్రోత్సాహాలు లభిస్తూనే, తగిన ప్రోత్సాహం యిస్తాం అని పదేపదే చెప్పడంతప్పనిసరిగా ప్రోత్సాహంగాని, సౌకర్యాలుగాని ఎవ్వరు యివ్వడంలేదు. పైగా ఆయాశాఖల అధికారులు మొదలు చిన్న చిన్న ఉద్యోగులందరు పరిశ్రమదారులను అన్నివిధాల కష్టనష్టాలకు గురిచేసేటట్టు పరిశ్రమలనుగూడ నిరుపయోగం చేస్తున్నారు.

పరిశ్రమలు స్థాపించడం నిజంగా పరోపకారణకు కాదు. నాకి స్వలాభానికే. అందుకు సందేహంలేదు. అంతేకాదు. కొన్ని సమస్యలు కొనడం, మంత్రులు కొనడంసూడా జేసాన్ని ఉద్ధరించడానికి కాదు. ప్రజల కొరకు మధ్యపెట్టి నా పేరందరకు స్వలాభమే ముఖ్యోద్దేశము. ఇందుకనుగూడ యింత మాత్రం సందేహంలేదు.

తెలుగు పైకోర్టుకు చేయదలచిన కాకు జేరాన్ని ఉద్ధరించడానికి కాకా పనిని చేయదలచియుండరు. కాక తేరాలోని, ప్రపంచంలోని యితర పరిశ్రమదారులతోనే, రాష్ట్రమందు కాకులతోనే పోలిచూసుకుడ ఒకపరిశ్రమకు ప్రాధాన్యం ముఖ్యంగా తమకు, తర్వాత సంస్థానికి సేవచేయ దలచుకొని యుంటారు. వీరికి తగిన ప్రోత్సాహం యిచ్చి ఏదో కొంత ధనసహాయంచేసి ఆంధ్రప్రదేశ్ ఆర్థికపరిస్థితి పెద్దగా చెబుతారేమో. ప్రస్తుతం ఉన్న అనుకూల పరిస్థితులలో, ఆంధ్రప్రదేశ్‌లో ఏ పరిశ్రమకైనా, ఎంత చిన్న పరిశ్రమకైనా ప్రాధాన్యత గలిగిన పరిశ్రమదారులను అన్నివిధాల ఆదరించి ప్రోత్సహించాలి. అప్పుడే కొంత కాలానికైనా రాష్ట్రంలో కొన్ని పరిశ్రమలను స్థాపించడానికి అవకాశం కలుగుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమదారులు లేరని ముఖ్యమంత్రి చెలిపివ్వాడు. ఇది యెంతమాత్రం నిజంకాదు. అనేకమంది ఉన్నారు. కాని వీరిని ప్రభుత్వం నిజప్రోత్సాహపరచి పెదరగొట్టుచున్నారు. ఇదిగాక ఆనిధితో నిండియున్న ప్రభుత్వ యంత్రం పరిశ్రమదారులను అన్నివిధాల కష్టనష్టముల పాలుజేసి పరిశ్రమలను నాశనం చేస్తున్నారు. దీనిని ప్రభుత్వము తగిన అదుపులో పెట్టాలి. లేకపోతే మం

విజయవాడ ఆస్పత్రి త్వరలోనే నిర్మాణం

తన హయాంలోనే పూర్తి చేయిస్తానని రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ శివరామ ప్రసాద్ హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, ఏప్రిల్ 3.

విజయవాడలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ భవనాల నిర్మాణము త్వరలో ప్రారంభమవుతుందని, తమ పదవీకాలంలోనే పూర్తి అవుతుందని ప్రజారోగ్యశాఖమంత్రి శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్ (చల్లపల్లిరాజా) నేడిక్కడ హామీ యిచ్చారు.

ఇక్కడికి మూడు మైళ్ళలోని గుణదలవద్ద 32 ఎకరాల స్థలాన్ని తీసుకోనేందుకై 11 లక్షలు తీసుకోనేందుకు ప్రభుత్వం కృష్ణాజిల్లా కలెక్టరుకు అధికారమిచ్చిందని కూడా ఆరోగ్యశాఖ మంత్రి చెప్పారు.

ఆ మొత్తాన్ని కలెక్టరు నిన్న స్థలం స్వంతదారులకు చెల్లించారని తెలిసింది. ఇప్పుడున్న ఆస్పత్రిలో పడకలు రెట్టింపుచేసే పని త్వరలో తీసుకోబడుతుందని, కొత్త 'జనరల్' హాస్పిటల్ నిర్మాణము పూర్తి అయ్యాక యిప్పటి ఆస్పత్రి ప్రసూతి ఆస్పత్రిగా మార్చబడుతుందని మంత్రిగారు చెప్పారు.

విజయవాడ వైద్యసంఘం వారు మంత్రికి విందుచేసి గౌరవించారు. టి. యస్. దలపతిరావు మంత్రికి స్వాగతం చెప్పారు.

గుంటూరువద్ద గుడ్డుబండి దోపిడీ ప్రయత్నం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 3.— గుంటూరు స్టేషన్ సమీపములో కొంతమంది దుండకులు గుడ్డుబండిని ఆపి అందులో నియ్యం వున్న బాగములను పనులగొట్టటానికి కనీ వారం వారు ప్రయత్నించారు.

గుడ్డుబండిలో వున్న గార్డులలో ఒకరు వారిపై కాల్పులజరిపి చెదరగొట్టారు. ఈ కాల్పులలో ఎవరికీఏమీ జరగలేదు. కైత్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ నరసింహం ఉద్యోగ విరమణతేదీ పొడిగింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 2. శ్రీ వి. నరసింహం ఐ. ఎ. ఎస్. నుంచి పదవీ విరమణచేసే తేదీ 1962 ఏప్రిల్ 1 నుంచి ఒక ఏడాదిపాటు ప్రణాళిక, మానిక స్వపరిపాలనాశాఖ ప్రభుత్వ కార్యదర్శిగా, అభివృద్ధిశాఖ అదనపు కమిషనరుగా నియమింపబడ్డారు.

జమ్ము-కాశ్మీర్ మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

జమ్ము, ఏప్రిల్ 2: జమ్ము-కాశ్మీరు నూతన మంత్రివర్గం 6 వ తేదీన ప్రమాణం స్వీకరిస్తుంది. ఉభయసభల సంయుక్త సమావేశాన్ని సదర్-ఇ-రియాసత్ శ్రీ కరణ్ సింగ్ సభాపతి ఎన్నిక అనంతరం ఆరోజుకే ప్రారంభిస్తారు.

వెస్టిండీస్ సమాఖ్య రద్దుబిల్లు ఆమోదం

లండన్, ఏప్రిల్ 3. జమైకా, ట్రినిడాడ్ విడిపోవడంతో వెస్టిండీస్ సమాఖ్య రద్దుపరచే ఒక బిల్లును కామన్సు నేడు ఆమోదించింది. ప్రభువుల సభ ఇదివరకే ఆమోదించింది. ఇకనాణి ఆమోదం లభించాలి.

ఏకగ్రీవంగా నెహ్రూ ఎన్నిక

(1 వ పేజీ తరువాయి)

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ఉల్లేఖింపబడి, ప్రజలచే ఆమోదింపబడిన మన ప్రధాన విధానాలేమో సుస్పష్టం తమ విధానాలతో ఎంతవరకు ఏకమై, వ్యవహరిస్తామో, దానిపైనే ప్రజలకు మనమిచ్చిన వాగ్దానాలను నెరవేర్చుకొనడమున్నది ఆధారపడి ఉంటుంది."

పార్లమెంటు లోపలా, వెలుపలా కాంగ్రెస్ విధానాలను కార్యక్రమాలను అమలు జరపడంలో, మనం హుందాతో వ్యవహరిస్తూ, మనకు వ్యతిరేకులైన వారినికూడా ఆకర్షించుకుని వారి సహకారం పొందడానికి సర్వదా యత్నించాలి"

పార్లమెంటులో మనపార్టీ, కలసికట్టుగా ఉండి క్రమశిక్షణ కలిగి మెలగాలి. ఒకరి సలహాను మరొకరు స్వీకరిస్తూ ఉమ్మడి సంప్రదింపుల ప్రయోజనాన్ని పొందాలి" అని శ్రీ నెహ్రూ అన్నారు.

వెల్దుర్తి పంచాయతీ

వెల్దుర్తి, ఏప్రిల్ 2: కర్నూలుజిల్లా డోణాదలం తాలూకా వెల్దుర్తి పంచాయతీలో 1961-62 సంవత్సరపు ఇండస్ట్రీలు, వృత్తి పన్నులను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ పి. కృష్ణమూర్తి, పంచాయతీబిల్లు కలెక్టరు శ్రీ డి. రామారావు గార్లు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ బి. యస్. రామకృష్ణారెడ్డి సహాయంతో మార్చి 31 వ తేదీనాటికి నూటికి నూరు పాళ్లు వసూలుచేశారు. (ఒ. వి)

ఈ 16 నుండి గుంటూరుజిల్లా రోడ్డురవాణా కార్మికుల సమ్మె

ఆర్. టి. సి. కంట్రోలర్‌కు జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ నోటీసు

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, ఏప్రిల్ 3: ఆంధ్రప్రదేశ్ జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ గుంటూరు డివిజన్ కార్యదర్శి షేక్ హుస్సేన్, రాష్ట్రప్రభుత్వ రోడ్డు రవాణాసంస్థ కంట్రోలర్ కమిషనర్ యూనియన్ తరఫున ఏప్రిల్ 16 నుండి సమ్మె ప్రారంభించబడగలదని నోటీసు జారీ చేశారు.

రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు శ్రీ వి. జగన్నాథం మార్చి 31 వ తేదీన విడుదల చేసిన నోటీసులో రోడ్డు రవాణా జాతీయం చేయబడుతుందని, అంతకు ముందు ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగం చేస్తున్న వారందరినీ వారివారి సర్వీసును గురించి కొత్త ఉద్యోగాలలోకి తీసుకున్నారని, ఆ ప్రకారం 1960 లో ఒక అంగీకారపత్రం ప్రభుత్వానికి యితర జిల్లాలలో అమలు జరుపుకున్నారని, అయితే గుంటూరు జిల్లాలోమాత్రము ఆ అంగీకారాన్ని ఉల్లంఘించారని పేర్కొన్నారు.

కృష్ణా, పశ్చిమ గోదావరిజిల్లాలలో యిచ్చినట్లుగానే గుంటూరు జిల్లాలోకూడా వెయిటేజ్ యిన్క్రిమెంట్లు యివ్వాలని, కార్మికులోద్యోగులుగానే నియమింపబడుతున్న డ్రైవర్లు, కండక్టర్లను పర్మనెంటు ఖాళీలలో నియమించి వారి సర్వీసును గుర్తించాలని, కార్మికులోద్యోగులనుండే పర్మనెంటు ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.

నోటీసు, కోర్కెలపత్రాన్ని విడుదలచేస్తూ, ఈ సమ్మె 1800 మందికి పరిస్తుందని, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుతో చేసుకొన్న ఒకానొక ఒడంబడిక నాధారం చేసుకొని ప్రభుత్వం వర్కర్ల కోర్కెలను నిర్లక్ష్యం చేస్తున్నదని, ప్రభుత్వానికి అందజేయబడిన కోర్కెలు న్యాయమైనవని మార్చి 30 వ జరిగిన వర్కర్ల సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించిందని శ్రీ వి. జగన్నాథం అన్నారు. యూనియన్ జిల్లాలో అధిక సంఖ్యాకులైన కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్నదని చెప్పారు.

నాలుగు రాష్ట్రాలకు కొత్తగవర్నర్లు

రాష్ట్రపతిచే శ్రీ అనంతశయనం, సుబ్బరాయన్, సంపూరానంద్, విశ్వనాథ్‌దాస్‌ల నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2. మహారాష్ట్ర, రాజస్థాన్ ఉత్తరప్రదేశ్ బీహార్‌లకు నేడు రాష్ట్రపతి నలుగురు కొత్త గవర్నర్లను నియమించారు.

పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజా నాయుడును, మైసూర్ గవర్నర్ మహారాజ శ్రీ జయచామరాజ ఒడయార్‌ను తొమ్మిదవదినిలోనే ఉండవలసిందిగా రాష్ట్రపతికోరారు

నేడు వెలువడిన అధికార పత్రికా ప్రకటన ననుసరించి ఈ క్రిందివారు నూతన గవర్నర్లుగా నియమితులైనారు

1. డా. పి సుబ్బరాయన్. ఈయన మహారాష్ట్ర గవర్నర్‌గాఉన్న శ్రీ ప్రకాశ్‌స్థానే ఆ స్థానాన్ని స్వీకరిస్తారు.

2. డా. సంపూర్ణానంద్ రాజస్థాన్ గవర్నర్‌గా సర్దార్ గురుముఖ్ నిహాల్‌సింగ్‌స్థానే నియుక్తులైనారు.

3. విశ్వనాథదాస్. ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గా డా. బూర్గుల రామకృష్ణారావుస్థానే నియుక్తులైనారు

4. శ్రీ మాతృభూషి అనంతశయనఅయ్యంగార్ బీహార్ గవర్నర్‌గా డా. జాకీర్ హుస్సేన్ స్థానే నియమితులైనారు.

ఇందు మొదటి ముగ్గురు గవర్నర్ల నియామకాలు ఏప్రిల్ 16 వ తేదీన అమలులోకి వస్తాయి. శ్రీ అయ్యంగార్ నియామకం ఆయన గవర్నర్ బాధ్యతలను, విధులను స్వీకరించిన నాటినుండి అమలులోకి వస్తుంది.

ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

మంత్రి శ్రీ ఎ. సి. కూడా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 2: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు విమానంలో ఢిల్లీ వెళ్ళారు. రేపు జరుగబోయే కాంగ్రెసు శ్రీత పార్లమెంటరీ పార్టీ సమావేశానికి హాజరవుతారు ఏప్రిల్ 7 వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు. ఆ నిమ్మట విజయవాడ వెడతారు.

రాష్ట్ర ఇరిగేషన్ విద్యుత్ శాఖా మంత్రి శ్రీ ఎ సి సుబ్బారెడ్డి అక్కడ విమానంలో ఢిల్లీ వెళ్ళారు. అక్కడ ప్రణాళికా సంఘ సభ్యులను కలుసుకొని పొరుగుపాడు, శ్రీశైలం ప్రాజక్టులను గురించి మాట్లాడుతారు.

విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, అతి కీలకమైన కాలువలను ధార్మల్ విద్యుదుత్పాదక కేంద్రాలకు విదేశీ ద్రవ్యం కోసం తాము కేంద్రంతో సంప్రదిస్తామని, రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పరిస్థితి మెరుగు పరచకపోతే, నిన్నటనుంచి ఒక ఏడాది వరకు అమలులో ఉంటే విద్యుత్ సరఫరా కోతి మరికొంతకాలం పొడిగించే ప్రమాదం ఏర్పడవచ్చునని శ్రీ సుబ్బారెడ్డి వెల్లడించారు. ఆయన కూడా ఏప్రిల్ 7 వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

1961 లో అజంతా గుహలను 88 000 మంది, ఎల్లోరా గుహలను 78,000 మంది సందర్శించారని భారత ప్రభుత్వం యాత్రికులశాఖవారు ప్రకటించారు.

సంజీవయ్య, సంజీవరెడ్డి మధ్య రాజీకి అధిష్ఠానవర్గ నిశ్చయం

ఢిల్లీలో ఉభయ నాయకుల చర్చలు: 4 న నెహ్రూతో మాజీ ముఖ్యమంత్రి సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి సంజీవయ్య ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూను రేపు పొయంత్రము కలుసుకుంటారు. రాష్ట్ర మంత్రివర్గములో తాము చేరక పోవడానికి గల కారణాలను, మంత్రివర్గ ప్రతిష్ఠంభన పరిష్కారాన్ని పొందించదగుపట్ల తమ అభిప్రాయాలను ప్రధానమంత్రికి వివరించుతారు

శ్రీ సంజీవయ్య కేంద్రప్రభుత్వ వ్యవహారాలమంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రిని నిన్న కలుసుకొనలేదు. ఈరోజు కలుసుకుంటున్నారు. నిన్న ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయిని, రైల్వేల మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాంను, అఖిలభారత కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ ఢేబర్‌ను కలుసుకొనినట్లు సంప్రదించారు.

కాంగ్రెసు అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న హైదరాబాద్ నుండి ఇక్కడికివచ్చారు. మంత్రివర్గనిర్మాణము విషయమై తమ అభిప్రాయాలను వారు అధిష్ఠానవర్గమునకు వివరించుతారు. వారు శ్రీ లాల్ బహదూరి శాస్త్రిలో చేరి, రేపు సంభాషణలు జరుపుతారని అభిజ్ఞులు అంటున్నారు.

ఈ ఇరువురు నాయకులతో సంభాషించిన పిమ్మట శ్రీలాల్ బహదూర్ శాస్త్రి ప్రధానిసమేతులతో ఆంధ్రప్రదేశ్ పరిస్థితినిగురించి సమాలోచిస్తారని అభిమ్మట ఈ ఇరువురు అగ్రనాయకులు తమ సలహాను శ్రీ సంజీవరెడ్డికి, శ్రీ సంజీవయ్యకు అందచేస్తారని రాజకీయవర్గాల వారు అంటున్నారు. అందువల్ల ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ ప్రతిష్ఠంభన సమస్య త్వరాంతమునకు అవకాశమున్నదని భావిస్తున్నారు. ఏదోవిధముగా శ్రీ సంజీవరెడ్డికి, శ్రీ సంజీవయ్యకు మధ్య సయోధ్య సాధించాలని అధిష్ఠానవర్గముకృతనిశ్చయంతోనున్నట్లు అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

పులివేటలో ప్రాణం పోగొట్టుకున్న వైద్యుడు

కోయంబత్తూరు, ఏప్రిల్ 2 కోయంబత్తూరుజిల్లాకు చెందిన పుదుముల్ పేటలోని వైద్యుడు డా॥ ఎం. ఎస్. ఖాన్ పులివేటలో ప్రమాదవశాత్తూ తుపాకీనుండు తగిలి నేటిపుదయం మరణించారు.

పులికి తుపాకి గురిపెట్టి పొంచుండగా ప్రమాదవశాత్తు ట్రిగ్గరు పేలి వారు గాయపడ్డారని తెల్సింది. ఆస్పత్రిలో వారు మరణించారని పోలీసులు తెల్పారు.

దక్షిణఆఫ్రికా ఈ ఏడాది తొలి అండమునుంచి నియ్యం, జనవరితో పాటు 50 వేల టన్నుల ముడి వంటదారునుకూడా కొనదలుస్తున్నదని బ్యాంకాక్‌లో వదంతిగా వుంది.

ఇరియన్‌లో ఇండొనీషియా యువక బృందాల ప్రవేశం

నౌకా వైమానిక బలగాల మద్దతు: రక్షణమంత్రి వెల్లడి

జకార్తా, ఏప్రిల్ 2:

పశ్చిమ ఇరియన్‌లోని అనేకప్రాంతాలలో ఇండొనీషియా యువక బృందాలను దించుతున్నట్లు ఇండొనీషియా రక్షణ మంత్రి, సర్వసేనానీ అయిన జనరల్ నాసుషన్ నిన్న బాండుంగ్‌లో వెల్లడించారు.

పశ్చిమ ఇరియన్ కోస్తా పొడుగునా ఇండొనీషియా నౌకా, వైమానిక బలగాల గస్తీ తిరుగుతున్నదనీ, యువక బృందాలు ఉత్తరాన చమురు కేంద్రమైన సోరాంగ్‌కూ, దక్షిణాన ఫాక్ఫాక్, కైమూనాలకూ సమీపంలోవున్న ప్రదేశాలలో కూడా దిగుతున్నదనీ ఆయన అన్నారు.

బాండుంగ్ విశ్వవిద్యాలయం తమకు సమర్పించిన గౌరవ డాక్టరేట్ పట్టాన్ని స్వీకరించేందుకు జనరల్ నాసుషన్ అక్కడికి వెళ్ళారు. ఆపట్ట ప్రదానోత్సవం అయిన తర్వాతి ఆయన ఈ సంగతి వెల్లడించారు

పట్ట ప్రధానోత్సవానికి అధ్యక్షుడు సుకర్నోకూడా హాజరైనారు. జనరల్ నాసుషన్ అక్కడ ప్రసంగిస్తూ పశ్చిమ ఇరియన్ సమస్య పరిష్కారం కావటానికి రాజకీయ, మార్గం, సైనిక మార్గం వున్నవనీ, అయితే డచ్చివారి మొండితనం యూలంగా రాజకీయ మార్గాన పరిష్కారం అంతకంతకు అసాధ్యమవుతున్నదనీ అన్నారు.

ఇరియన్‌ను ఇండొనీషియాలో చేర్చుకొనటానికి ప్రజలు గెరిల్లా యుద్ధం మొదలైన ప్రజాప్రతిఘటన కార్యకలాపాలకు దిగవలసి వస్తుందనీ, ఎన్నో త్యాగాలు చేయవలసి వుంటుందనీ ఆయన హెచ్చరించారు.

ఊరిటీలో గుల్హాతీ సంఘ సమావేశం

ఈ 16 నుంచి 26 వరకూ

హైదరాబాద్, ఏప్రిల్ 3: గుల్హాతీ సంఘం ఏప్రిల్ 16 నుంచి 26 వరకు ఉదకమండలంవద్ద అడు రాష్ట్రాల ప్రతినిధులతో తుదివరుసు చర్చలు జరుపుతుందని తెలుస్తున్నది.

ఈ అడు రాష్ట్రాలు: ఆంధ్రప్రదేశ్, మద్రాస్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు, ఒరిస్సా.

అవసరాన్నిబట్టి యీ చర్చలు యీ నెలాఖరువరకు పొడుగింపబడ వచ్చునని కూడా భావిస్తున్నారు.

మహారాష్ట్రలో గుల్హాతీ సంఘం పర్యటన

పూనా, ఏప్రిల్ 3: కృష్ణా, గోదావరీజిల్లాల వివాదం విషయంలో ఆయా రాష్ట్రాల అధికారులు అనధికారులు సమర్పించిన సమాచారము తదితర విషయాలను గురించి బహిరంగవివరాలు పరుచుటవల్ల యీ రాష్ట్రాలు, పరస్పర అవసరాలను అవగాహన చేసుకోవటానికి దోహదం కలుగుతుందని గుల్హాతీ సంఘం అధ్యక్షుడు శ్రీ యస్. డి. గుల్హాతీ నిన్న యిక్కడ తెలియజేశారు

స్థానిక నీటి వనరులను అవగాహన చేసుకునే నిమిత్తం, ఆంధ్ర, మైసూర్ రాష్ట్రాలలో చాలామంది గ్రామీణులను కలుసుకున్నామంటూ, ఒక్క పూనా జిల్లాలోనే 80 వేలమంది రైతులు తమను కలుసుకున్నారని వివిధ సంస్థల ప్రతినిధులు సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన తెలియజేశారు.

మైసూర్, ఆంధ్ర, మహారాష్ట్రాలలో యిప్పుడు అమలు జరుగుతున్న ఇరిగేషన్ ప్రాజెక్టులకు, కొత్తగా తాము పెట్టిన ప్రాజెక్టులకు లభ్యమయ్యే నీటిని గురించి, గోదావరిలోని మిగులు నీటిని కృష్ణలోకి మళ్లించటాన్ని గురించి రాష్ట్రాలు పన్నయి చేసిన సమాచారాన్ని తమసంఘం ముఖ్యంగా పరిశీలిస్తుందని శ్రీ గుల్హాతీ చెప్పారు.

బోధన్ ఉపఎన్నిక

పది మంది నామినేషన్లు

హైదరాబాదు, ఏప్రిల్ 2: నిజామాబాదు జిల్లా బోధన్ నియోజక వర్గం నుంచి రాష్ట్రశాసన సభకు జరిగే ఉపఎన్నికను 10 మంది అభ్యర్థులు తమ నామినేషను దాఖలుచేశారు. ఇంతకుముందు ఇక్కడనుంచి ఎన్నికయిన శ్రీరామ గోపాలరెడ్డి (స్వ) మరొక చోటునుంచి కూడా ఎన్నికయి, ఈ నియోజకవర్గ సభ్యత్వానికి రాజీనామా చేయడంవల్ల ఈ ఉపఎన్నిక అవసరమయింది. నామినేషను దాఖలు చేసేందుకు నేడే ఆఖరు తేదీ.

అభ్యర్థుల పేర్లు: శ్రీయుతులు కె. వి. రెడ్డి (కాం) వెంకట కృష్ణారావు (స్వ. పా.) రాములు, రాఘులు, మురళీధరరావు, పరమేశ్వర రావు, పరమేశ్వర రావు, అబుల్ జాబర్, నారాయణ అవ్వార్ శోటిస్వామి.

ఏప్రిల్ 4 వ తేదీన నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. 7 వ తేదీ ఉపసంహరణకు ఆఖరురోజు. 28 వ తేదీన పోలింగు జరుగుతుంది.

పరీక్ష తప్పిన విద్యార్థి కక్ష: తలిదండ్రుల హత్య

పిలెబెల్పియా, ఏప్రిల్ 2 పదునాలుగేళ్ల కుర్రవాడొకడు ఇవాళ ఉదయం నిద్రపోతూవున్న తల్లిదండ్రులను చంపి కక్ష తీర్చుకున్నట్లు పోలీసుల ద్వారా తెలిసింది. ఇంగ్లీషు పరీక్షలో తప్పినందుకుగాను ఈ తల్లిదండ్రులు గతవారం ఆ కుర్రవాడిని మందలించారు. తత్ఫలితమిది

వెంటనే వెళ్ళి ఆ కుర్రవాడు పారిష్ మజాధికారిదగ్గర నేరము అంగీకరించాడు. మజాధికారి పోలీసులకు తెలియజేయగానే వారు వచ్చి చూచేసరికి స్టీవెన్ ఎలిజెబెత్‌జాన్సీ రివాల్వరు కాల్పులతో చచ్చి పడివున్నాడు.

'ప్రపంచంలో చైనా ఏకాకి'

భారత దౌత్యనీతి సఫలమైందని కృష్ణమీనన్

బెంగుళూర్ ఏప్రిల్ 2: "మన తటస్థవిధానంవల్ల వాస్తవానికి చైనా ఏకాకిఐపోంది. దానికి యిప్పుడు 'స్నేహితులే లేరు' అని శ్రీ కృష్ణ మీనన్ నేడిక్కడ పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ అన్నారు.

ఆయన యీ సందర్భంతో "మన రాజకీయ చాతుర్యం విజయవంతమైందని" పేర్కొన్నారు గాని ఆ మాటను మరి విపులీకరించలేదు.

పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్య సంస్థలకు తిరిగి ఎన్నికలు

అయూబ్‌చే అభ్యర్థనల త్రోసివేత

రావల్పిండి, ఏప్రిల్ 3: ప్రస్తుతం ప్రాథమిక, పజాస్వామిక సంస్థలకు తిరిగి ఎన్నికలు జరిపే అవకాశం లవలేశమైనా లేదని, ఎన్నికల నిర్వహణ సాధ్యంకానివని అని తన నమ్మకమని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ నిన్న నిక్కడ స్పష్టంచేశారు.

పాకిస్తాన్‌ను ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలనుగురించి శ్రీ అయూబ్ ఖాన్ న్యాయవాదులతోను, పారిశ్రామిక వేత్తలతోను యిక్కడ జరిపిన చర్చలు సాగిస్తూవున్నారు.

కొత్త రాజ్యాంగం ప్రకారం అవాంఛనీయుడైన వ్యక్తిగాని, అసమర్థుడు కాని, దుర్నీతిపరులు కలవారుగాని అధ్యక్షులుగా ఎన్నుకొనబడేందుకు ఎట్టి అవకాశంలేదని ఇప్పటి అధ్యక్షుడు కొట్టిచెప్పారు.

రెండేళ్లక్రితం ప్రాథమిక ప్రజాస్వామిక సంస్థలకు ఎన్నికలు జరిగినప్పుడు వాటిపాధాన్యం గుర్తించబడలేదని, అవి నియోజకవర్గాలు కాగలన్న ఊహకూడా లేకపోయిందని, అందుచేత ఇప్పుడు తిరిగి వాటికి ఎన్నికలు జరుపదగునని ఒక పారిశ్రామిక వేత్త సూచించగా ఆయన చెప్పింది వాస్తవమేనయితే పాలనపై ఆధారపడి వుండలేదని శ్రీ అయూబ్‌ఖాన్ జవాబిచ్చినారట. అయూబ్ జరిపిన చర్చలపైవలు పడిన అధికారపటనలో పై విషయం తెల్పబడింది.

ప్రాథమిక ప్రజాస్వామిక సంస్థలు అధ్యక్షుని ఎన్నికకు, శాసనసభల నిర్మాణానికి నియోజక వర్గాలుగా దూపొందగలవని మొదట చెప్పనిమాట నిజమేనని అయితే దరిమిలా వాటి సభ్యులకు ఉన్నత శిక్షణ నివ్వబడిందని, కొంత అనుభవం గడించినమీదట రద్దు చేస్తే అది అంతా వృథా అయిపోతుందని, అంతేకాక కొత్తగా ఎన్నికలు జరపడంటే లోలెడంతో వ్యయంకాగలదని అధ్యక్షుడు వివరించారు.

ఎప్పుడైనా అవాంఛనీయుడు అధ్యక్షుడైతే దేశాన్ని రక్షించేది ఎవరు? అని ఒకరు ప్రశ్నించారు ఇందుకు సమాధానం అసలే లేదంటూ అయూబ్‌ఖాన్ ఇంకా యిలా తెలియజేశారు.

"ప్రాథమిక ప్రజాస్వామిక సంస్థకు ఎన్నికకావాడు అధ్యక్షుని ఎన్నుకొంటూకూడా కొట్టి అవాంఛనీయుడు అధ్యక్షుడుకాగల అవకాశంలేదు. కాగా అధ్యక్షుడుకానికి ముగ్గురు మధ్య పోటీచేస్తే కేంద్ర, రాష్ట్ర శాసనసభల సంయుక్త సమావేశంలో వారి యోగ్యతలు, అర్హతలు గురించి ప్రాథమిక పరిశీలనలు జరుగుతవి. ఇంతమంది నిగా నుంచి తిప్పివుంచుకొని అవాంఛనీయుడే అధ్యక్షుడు పదవి నధిష్ఠిస్తే ఆయనను ధ్వంసాన్నిచేసేందుకు రాజ్యాంగం ఒక్కటే ఏర్పాటు తదనంతరం చేసి వున్నది.

ప్రభుత్వ బస్సుపై ఏనుగుల దాడి

రాంచి (బీహార్), ఏప్రిల్ 3. నేడు రాంచి-హజారీబాగ్ రోడ్డు పై ఆర్మంతో సమీపంలో తీవ్రతరంతో సమస్త రెండుఏనుగులు ఒక ప్రభుత్వ బస్సుపై దాడిచేశాయని బస్సులోని ప్రయాణీకులు ఎలాగో సమీపంలోని అడవిలోకి పారిపోయారని ఇప్పటికి చేరిన వార్తలు తెల్పాయి.

ఏనుగులు భారీబస్సును కాళ్ళతో మట్టి పర్వతాకారం చేశాయి.

సెకండరీస్కూలు టీచర్ల పదవీవిరమణ వయస్సు

పాట్నా, ఏప్రిల్ 3: సెకండరీ పాఠశాలలోపాధ్యాయుల పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచటానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని బీహార్ అసెంబ్లీలో నేడు రాష్ట్ర ఆర్థికమంత్రి, శ్రీ వీరచంద్ పటేల్ వెల్లడిచేశారు. త్వరలో ఈ విషయమై విద్యామంత్రి ప్రకటన చేస్తారని శ్రీ పటేల్ తెల్పారు.

కమ్యూనల్ జి. వో. అమలు నిస్సందేహం

శ్రీ పళ్లంరాజు హామీ: వెనుకబడ్డజాతుల మంత్రుల గౌరవార్థం సన్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 3:

వెనుకబడిన జాతులవారు, తమ సర్వతోముఖాభివృద్ధికి, ముఖ్యంగా విద్యారంగంలో, ఎక్కువ శ్రద్ధాసక్తులతో కృషి చేయవలసిఉన్నదని పశుగణాభివృద్ధిశాఖమంత్రి శ్రీ మల్లిపూడి పళ్లంరాజు కోరారు.

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన జాతుల సంఘం మంత్రులు పళ్లంరాజు, లక్ష్మీనరసయ్య సదాలక్ష్మి అహ్మద్ అలిఖాన్‌లను నిన్న సన్మానించారు. ఆ సంఘం సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానమిస్తూ శ్రీ పళ్లంరాజు ఇంకా ఇట్లా అన్నారు.

'కమ్యూనల్ జి. వో. అను (కులాల నిష్పత్తినిబట్టి ఉద్యోగ విద్యాలవే ఉత్తరువు) అమలు జరిపే విషయంలో ఎలాంటి అనుమానాలకుగానీ, తావులేదు. ఈ విషయమై ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి స్వయంగా హామీలు యిచ్చిఉన్నారు. అయినప్పటికీ, వెనుకబడిన కులాలవారు అభివృద్ధి చెందిన యితర వర్గాలవారితో సమానస్థాయికి రావటానికి కష్టపడి కృషిచేస్తూ, పోటీ పరీక్షలలో విజయం సాధించాలి.

సంఘం అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్నతో నాకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. జాతి పితఅయిన మహాత్మాగాంధి గూడా, వెనుకబడిన వర్గాలవారు పైకిరావటానికి అవకాశం కల్పించాలని ఆశించారు.

తరువాత డా. యస్. యస్. లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ, వెనుకబడిన కులాలవారు ప్రభుత్వం కల్పించిన అవకాశాలను వినియోగించుకొని అభివృద్ధి చెందటానికి యత్నించాలని విజ్ఞప్తి చేశారు. క్రమత్రత పరిస్థితులలో విద్య ముఖ్యమన్నారు.

వెనుకబడిన కులంవారు కలసిమెలుగుగా పురోగమించాలని రహదారులశాఖ మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలిఖాన్ ఉద్ఘాటించారు.

మంత్రులకు తెలుగులో సమర్పించిన సన్మాన పత్రాలను శ్రీ నారాయణరావు చదివారు.

శ్రీ గౌతు లచ్చన్న మంత్రులను, కొత్తగా ఎన్నిక అయిన శాసన సభ్యులను సభకు పరిచయం చేశారు.

ఆసియాదేశాలలో బోధనా పద్ధతులు

టోక్యోలో నిపుణులమహానభ

టోక్యో, ఏప్రిల్ 3: ఆసియా దేశాలలో బోధనాపద్ధతులను పరస్పర సహకారభావంతో పెంపొందించే విషయాన్ని చర్చించడానికి ఆసియా, పసిఫిక్ దేశాల విద్యాబోధనా నిపుణులు నేడిక్కడ సమావేశమయ్యారు.

పదిదేశాలనుంచి వచ్చిన ప్రతినిధులు ఈ ఉదయం సమావేశమయిచర్చనీయాంశాలను నిర్ణయించారు. సమావేశం ఏప్రిల్ 7 వ తేదీన ఆఖరవుతుంది. ఆస్ట్రేలియా, భారత్, ఇండొనీషియా జపాన్, దక్షిణ కొరియా, మలయా, న్యూజిలాండ్, ఫిలిప్పైన్స్, ఫార్మోజా, తాయ్‌లాండ్ దేశాలు పాల్గొంటున్నాయి.

జనాభా పెరుగుదల, విద్యాసౌకర్యాల విస్తరణ నిమ్నస్తులు ఆశించేంతకు ఎక్కువగా ఉన్నాయని ఆసియా దేశాల విద్యామంత్రులు నేడు తమ మొదటి సమావేశంలో తెలియజేశారు. సమితి విద్యాశాస్త్రీయ సాంస్కృతిక వ్యవహారాల సంఘం ప్రస్తుత ప్రధానాధికారి శ్రీ రేజమూ హ్యూ 1959 లో తీసుకున్న జనాభా లెక్కల ప్రకారం జనాభా అందనాకు మించి 2 కోట్లు పెరిగిందని తేలిందని చెప్పారు.

చంటిపావలు, పసిబిడ్డల యొక్క కడుపునొప్పి పోగొట్టును

గ్రైప్ మిక్చర్

ఇందులో కేసరమిచ్చే వాయుహారకౌషధము చేరియున్నందున, వెంటనే చంటిపావలు, పసిబిడ్డలకు అజీర్ణములవల్ల కలిగే కడుపునొప్పులను పోగొట్టును.

బెంగాల్ కెమికల్

కలకత్తా: బొంబాయి: కాన్పూర్. మద్రాసు స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు: మెసర్సు ఆర్ ఎల్. గొండర్ & కం॥ 59, బందర్-వీధి, మద్రాసు-1. ఆంధ్రస్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు: మె॥ సత్యనారాయణ ఫార్మసీ, కుమ్మరవీధి, విజయవాడ-1. & విజయ

రక్షణశాఖ పరిశోధనలలో సమన్వయం ఆవశ్యకత

—శ్రీ కృష్ణమీనన్ హెచ్చరిక

బెంగుళూరు, ఏప్రిల్ 2:

"దేశంలో శాస్త్రజ్ఞుల పాత్ర చాలా ముఖ్యమైనది ఎందుకంటే మన దేశం అవసర వస్తువులను ఇక్కడే తయారుచేసుకుని తన కాళ్లపై తాను నిలబడదల్చుకున్నది. ఇందుకుగాను పరిశోధనా కార్యక్రమాల సమన్వయం అవసరం" అని రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడిక్కడ చెప్పారు.

ఆయన, "రక్షణశాఖ పరిశోధనలను పర్యవేక్షించడం నిర్వహించడం ఎలాగో అనే విషయంపై జరిగిన పరస్పరపు ప్రారంభోత్సవం జరిపారు. దేశంలో ఇప్పుడు ఏకు శిక్షణశాఖ ఆధ్వర్యంలోగల పరిశోధనశాల లున్నాయి. వీటిలో పెయ్యి మంది శాస్త్రజ్ఞులు పనిచేస్తున్నారు. అయితే వీరంతా రోటరీవారమే చేస్తున్నారో రెండోవారికి తెలియకుండా వేర పరిశోధనలు జరుగుతున్నాయి. వీటి మధ్య సంప్రదింపులు సమన్వయం అవసరం అని శ్రీ మీనన్ కోరి చెప్పారు.

రక్షణమంత్రిత్వశాఖకు పలహారాలు నిత్య శ్రీ భగవంతం స్వాగతోపన్యాసమిస్తూ ఒక పరిశోధనసంస్థ ప్రజలకు ప్రయోజనకరమైనవి యిస్తుందనీ, ప్రజాసంస్థ వారి శ్రమ కావాలో యిస్తుందని పేర్కొన్నారు. శాస్త్రజ్ఞులు పరిశోధనలు చేస్తున్నప్పుడు వారిగాడీ శేషాన్ప ప్రతిభను అవిష్కరణ ప్రక్రియలను చూపాలని ఆయన చెప్పారు.

ఉత్పత్తిచేసే శిక్షణ కేంద్రానికి ప్రారంభోత్సవం

భారత్ ఎలక్ట్రానిక్స్ సంస్థ వారి ఉత్పత్తి మరియు శిక్షణ రెండూ చేసే కేంద్రానికి శ్రీ మీనన్ ప్రారంభోత్సవం చేశారు.

"రక్షణసంస్థలే కేంద్రాన్ని నెలకొల్పినా దాంతో పాటు ఒకశిక్షణకేంద్రం తప్పనిసరిగా వుంటుంది. అందుకు కారణం వారికి లోపాలను కనిపెట్టడం ఇష్టం వుండదు. రెండోది వారికి, ప్రమాణాలకు స్థిరంగా వుండాలని పట్టుదల వున్నది" అని రక్షణమంత్రి యీ సందర్భంలో అన్నారు.

"భారత్ ఎలక్ట్రానిక్ సంస్థాపన తో పాటే శిక్షణాలయాన్ని కూడా అదిక నెలకొల్పక పోయినట్లయితే వీటా అది రెండున్నరకోట్ల రూపాయల విలువైన పరికరాలను ఉత్పత్తి చేయలేక పోవచ్చును. అలాగే మెంటింగ్ మీద చూస్తే రక్షణాళ ఉత్పత్తి కేంద్రాలన్నింటా ఉత్పత్తి పెరిగింది. అది యిప్పుడు 14 కోట్ల మేర కనుపిస్తుంది. అంటేగాక కొత్త పాంతకేంద్రాలద్వారా ఉత్పత్తి వ్యయంకూడ తగ్గింది" అని శ్రీ మీనన్ చెప్పారు.

ఈ కేంద్రం యొక్క మానేజింగ్ డైరెక్టర్ శ్రీ కాలిగా మాట్లాడుతూ శిక్షణం శిక్షణగా యిచ్చినంతమాత్రాన ఉత్పత్తికి శిక్షణ పొందిన వారికి రారు. వారికి ఉత్పత్తికేంద్ర వాతావరణంలో పన్నిహితి సంబంధం వుండాలి. అంటేగానే యీ సంయుక్త కేంద్రాన్ని ఆరంభించామని చెప్పారు.

ప్రారంభంలో యీ ఉత్పత్తికేంద్రం గృహోపకరణమైన రేడియో రిసీవర్లను తయారు చేస్తుంది. తరువాత వాల్వులర్ వాల్వుల రిసీవర్లను తూర్పువంలో యిది కార్యక్రమం ప్రారంభిస్తుంది.

వెల్డన్ అనే చిన్న రేడియో [ఏ. సీ. డి. సీ] లను తయారు చేసే పైలట్ పథకాన్ని కూడా శ్రీ కృష్ణ మీనన్ ప్రారంభించారు. మానేజ మెంటువారు చెప్పినదాన్ని బట్టి యీ పథకంకల్లా మూడ్నెలలు ఏటా 5000 రేడియోలను చేయగలుగుతుంది. ఈ రేడియోలు అధర సూరు రూపాయలకు పైంచకుండా వుండ గలదట. ఈ రిసీవర్లు ఉత్పత్తి కేంద్రం తొలిదశ అసెంబ్లీలు ప్రొటేషన్ యింజనీర్లతో పనిచేయడం ప్రారంభిస్తుంది.

శ్రీ మీనన్ స్థానిక కింగ్ జార్జి పాఠశాలలోని బాల పటాలాన్ని పరిశీలించారు.

ఆయన ఏప్రిలు రెండవతేదీ అర్ధరాత్రి బయలుదేరి ఢిల్లీ వెళ్లారు.

కాంగ్రెస్ ప్రముఖుల ఆస్థిపాస్తుల జప్తు

నేపాల్ ప్రభుత్వచర్య

ఖాట్మండూ, ఏప్రిల్ 1: జనరల్ సుబర్న షంషేర్ ప్రభృతి 80 మంది నేపాలీ కాంగ్రెస్ ప్రముఖుల ఆస్తిపాస్తుల జప్తుకు నేపాల్ ప్రభుత్వం నేడు ఉత్తరువు చేసింది.

జనరల్ సుబర్న షంషేర్ పదుకొయిరాలా ప్రభుత్వంలో ఉపప్రధానిగా ఉండిన సంగతి తెలిసిందే.

రాజ మహేంద్ర అధికారాన్ని హస్తగతం చేసుకొన్న మీదట అజ్ఞాతవాసంలోకి వెళ్ళిన 76 మందిని 21 రోజులలోగా బయటికి వచ్చి లొంగిపోవలసిందనీ, అట్లా చేయకపోతే ఆస్తులను జప్తు చేయబడుతుందనీ ప్రభుత్వం మార్చి 2 న ప్రకటించి వున్న సంగతి కూడా తెలిసిందే.

ఇవ్వాళ ప్రకటించిన జప్తుల జాబితాలో శ్రీయుతులు భారత్ షంషేర్, కిరణ్ షంషేర్ జేబ్ బహిదూర్ అమాత్య లాలోజ్ సురాంగ్ మొదలైన వారి పేర్లు కూడా వున్నాయి. మరి కొందరి పేర్లు దరిమిలాను ప్రకటించ బడుతాయని అనుకొంటున్నారు.

ట్యునీసియన్ విదేశాంగమంత్రి శ్రీ సదేన్ మొక్దమ్ అధ్యక్షతన నిన్న యిక్కడ ప్రారంభమైంది.

సిరియాపై ఇజ్రేల్ జరిపిన దాడులను ఎజండాలో చర్చనీయాంశంగా చేర్చారు. రాజకీయ, ఆర్థిక, వర్తకాలు, సాంస్కృతిక, వ్యాపారవ్యవహారాలను పరిశీలించడానికి అయిదు సంఘాలను నియమించారు.

ఈ పరిశీలనకి ఇరాక్, హాజరు కాలేదు. అల్జీరియా కాత్కాలిక ప్రభుత్వ ప్రతినిధిగా ఒకరు వచ్చారు.

బీదవర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధికి ఇతోధిక కృషి

ఫ్రంటు ఆశయాలపై నారాయణరెడ్డి వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 2: బహు ప్రజాస్వామ్య సంఘటన (యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్) నాయకుడు శ్రీ కె. వి. నారాయణరెడ్డి తమ పార్టీ ఆశయాలను వివరిస్తూ, సాంఘిక సమత ప్రాతిపదికగా రాజకీయ ప్రజాస్వామ్యాన్ని నిర్మాణాత్మకమైన ఆర్థిక వ్యవస్థను స్థాపించటానికి ఫ్రంటు కృషి చేస్తుందన్నారు.

ఇంకా అభివృద్ధి ప్రణాళికల న్నిటిని సమర్థంగా అమలు జరిపేందుకు, పట్టణ, గ్రామీణ ప్రజల అభివృద్ధికిగల అవరోధాలను నిర్మూలించేందుకు గూడా తమ కొత్త పార్టీ యత్నిస్తుందని ఆయన తెలిపారు. మార్చి 30 న నిర్వాటు చేయబడిన ఒక సమావేశంలో ఫ్రంటును స్థాపించటం జరిగిందని శ్రీ నారాయణరెడ్డి వెల్లడించారు.

"పరిపాలన పెదువుగాను, నిజాయతీగాను, నిష్పక్షపాతంగాను జరిగేటట్టు ప్రభుత్వంపై వత్తిడి తీసుకొని రావటానికి ఫ్రంటు యత్నిస్తుంది. పార్టీ, ముఖ్యంగా శ్రేయస్సుకంటె ప్రజాక్షేమమే ముఖ్యంగా భావిస్తుంది. జనాభాలో అర్థికంగా వెనుకబడివున్న వర్గాలవారి సంక్షేమాభివృద్ధికి ప్రాధాన్యత యిస్తుంది.

పరిపాలనా యంత్రాంగానికి ఉద్యోగులకు పార్టీ రాజకీయాల భయంనుంచి విముక్తి కల్పించి, వర్తకార సంఘాలు, స్థానిక సంస్థలు యింకా నట్టబడ్డంగా నిర్వాహైన తదితర సంస్థలను రాజకీయ పార్టీలు, రాజకీయ ప్రయోజనాలకోసం తమ యిష్టం వచ్చినట్లు ఉపయోగించుకోకుండా చేయటానికి ఫ్రంటు కృషి చేస్తుంది.

ఫ్రంటు కార్యవర్గ సభ్యుల్లో ఈ క్రింది వారున్నారు. శ్రీయుతులు జి. వి. పీతాంబర్ రావు, వో. బాలిరెడ్డి (ఉప నాయకులు), నాగభూషణరావు, ఖ. బలరామిరెడ్డి, లక్ష్మణ్‌రావు (కార్యదర్శులు). వీరిలో శ్రీ పీతాంబర్‌రావు, కాంగ్రెస్ అభ్యర్థి అయిన శ్రీ కె. వి. నరసింగరావును (మాజీమంత్రి) వోడించిన పాటీ కాంగ్రెస్‌వాది. శ్రీ బలరామిరెడ్డి, సంజీవయ్య మంత్రివర్గంలో ప్రణాళికామంత్రి అయిన శ్రీ పి. రంగారెడ్డిని వోడించారు.

భూమి తనఖా బ్యాంకులో 11 వేలకు మోసపు రశీదులు

రామచంద్రపురం మాజీ ఉద్యోగులపై రాజమండ్రిలో కేసు విచారణ పూర్తి

(స్వీయ విలేఖరి)

రాజమండ్రి, ఏప్రిల్ 2: రామచంద్రపురం భూమి తనఖా బ్యాంకులో లోగడ కార్యదర్శిగావున్న శ్రీ వి. వరసింహమూర్తి ఆకౌంటులో సమాస్తాగా వున్న శ్రీ వి. రామచంద్రరావుగార్లపై ఆ బ్యాంకులో వారు ఉద్యోగంలోవున్న కాలంలో సుమారు రు 11000 ల వరకూ మోసపుపూరు రసీదులిచ్చి, దగా చేసి ద్రవ్యాపహరణచేశారన్న నేరం, రాజమండ్రి అసిస్టెంటు సెషన్సుజడ్జి శ్రీ పి. రామచంద్రరాజుబద్ధ విచారణకు వచ్చి మార్చి 31 న తేదీతో విచారణ పూర్తయింది. తీర్పు ఏప్రిల్ 7 కు వాయిదా పేశారు.

నేరస్థులిద్దరు 1956 ప్రాంతంలో రామచంద్రపురం భూమి తనఖాబ్యాంకులో ఉద్యోగాలలో వుండి, ఆ బ్యాంకు డైరక్టర్లకూ కోశాధికారికి దాల పత్రుకస్తులుగా వుంటేవారనీ, 1956 జూన్ 18 తేదీని మొదటిముద్దాయి రు 635.75 లు సొమ్ము పనులు తీసుకొని, కేంద్ర సహకార బ్యాంకులో జమకట్టలేదనీ, రు 250 లు ఇచ్చిన డైరక్టర్ల ప్రయోజనార్థాల క్రింద యిచ్చి పట్టు శక్తి చూపించాడనీ (కార్యదర్శి) కేసు ఖర్చుకు జాలను దొంగ జోడర్లు రశీదులు రెండవ ముద్దాయి తయారు చేశాడనీ, మొదటి ముద్దాయి ఆకౌంటించిన పంతకం పొడిగుర్తు వేశాడనీ బగ్గరా నేరము లా పాదింపబడినవి.

ముద్దాయిలు తాము నిర్దోషులమని చెప్పుకున్నారు. నేరాలోపకుల తీర్పున ఆ బ్యాంకు అధ్యక్షులైన శ్రీ నిక్కిన వెంకటరత్నం (రాష్ట్ర సహకార బ్యాంకు అధ్యక్షులు)తో పాటు 28 గురు సాక్షులు విచారింపబడ్డారు.

ఇట్టి ద్రవ్యాపహరణ మొత్తం రు 11000 లదాకా వున్నదని నేరం కూటీసిన పి. వి. డి. ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. సుబ్రహ్మణ్యం (హైదరాబాదీ) తెల్పారు.

అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ సుధాల సత్యేంద్రకృష్ణ నేరాలోపకుల తరఫున, ముద్దాయిల తరఫున అడ్వొకేట్లు శ్రీ కోమ్మల రామచంద్రరావు - శ్రీ దూర్వాసుల సుబ్బారావు, శ్రీ బుచ్చిరాజుగార్లు వాదించారు.

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాదు, ఏప్రిల్ 3: సుదరాసులో ప్రాంతీయ ఆహార డైరెక్టరుగా నియమించే నిమిత్తము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పబ్లిక్ వర్క్సుశాఖ జాయింటు కార్యదర్శి, పురావస్తుశాఖ డైరెక్టరు శ్రీ యస్. రాజేశం పేరును భారతప్రభుత్వమువారి ఆధీనములో వుంచారు

భుమ్మం పోలీసు మూపరింటెండెంటు శ్రీ పి. యం. రాధాకృష్ణమాచార్ కు 46 రోజులు కిలుపు మంజూరుచేశారు.

కాలి-క్లాత్

సరకుల క్లియరెన్సు అమ్మకము

175/1, మౌంట్ రోడ్

దున్ బిల్డింగ్సు, మద్రాసు-2.

తేదీ 2-4-62 నుండి 14-4-62 వరకు

10% మొదలు 25% వరకు ప్రత్యేక తగ్గింపుధరలు ఇవ్వబడును.

బిడ్డ లివర్ వ్యాధిని ముదరనీయ వద్దు

వ్యాధి లక్షణాలు కనిపించగానే అమ్మవారి పాలిట జీవితాంతం పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులను దరిచేర్చు చేయలంలో దాదాపు 60 సంవత్సరాల పైగా అనుభవమున్నది.

జమ్మీవారి

లివర్‌క్యూర్

పసిబిడ్డల లివర్, స్ప్లీన్ వ్యాధులకు పరమౌషధము

అమ్మవారి దాక్షిణ్యమైన పట్టణాలకు ప్రతి వైద్యశాలలో దొరుకును.

వివరాలకు వ్రాయండి:

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్

హెడ్ ఆఫీసు మద్రాసు-4.

బ్రాంచీలు: కొంగాలు-4 — వెంగళరావు-2 — కంకర్తి-7 — బిల్లి-4 — కుంటోయం — లోగ్ 1 — నాగపూరు — పాట్నా — తిరువిరాపల్లి-2 — విజయవాడ-3 — విజయనగరం

NVKR

రేపే విడుదల! విశాలాంధ్ర యందంతటా



అరబ్ రాజ్యాల ఐకమత్యం

సమస్యలకు పరిష్కార మార్గమని హితవు

రియాద్, సౌదిఅరేబియా, ఏప్రిల్ 1: ఇజ్రేల్ సమస్య పరిష్కరింపబడటానికి, అల్జీరియన్ పిర్వతంత్ర స్వతంత్ర ప్రభుత్వాన్ని సృష్టించడానికి, ఒమన్, దక్షిణ ఎమెన్, కార్నిమియాసిస్ విషయానికు అరబ్ రాజ్యాలన్నీ ఏకమవాలని అరబ్ లీగ్ మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ అబ్దుల్ ఖాలేక్ హుసైన్ తెలియజేశారు.

అరబ్ లీగ్ మండలి 87 వ సమావేశం

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703.

వాటర్‌బరీస్ ఎర్ర లేబిలు కాంపౌండు

దగ్గులూ రొంపలకు దీనిని ఎంచుకొనడానికిగల నాలుగు కారణాలు

1 వాటర్‌బరీస్ కాంపౌండు దగ్గులూ, రొంపలూ సత్వరం, పలప్రదంగా నిర్మూలిస్తుంది.

2 వాటర్‌బరీస్ కాంపౌండు రోగల క్రియోసోట్, గమోకాల్ అనేవి, ఊపిరి తిత్తులను శుభ్రం చేయడంలో సాయపడతాయి.

3 వాటర్‌బరీస్ కాంపౌండు కేవలం మందే కాదు, ఒక అద్భుతమైన టానిక్ కూడా. శరీరానికి వ్యాధి విరోధక శక్తి పెంపొందడంలో సాయపడుతుంది.

4 వాటర్‌బరీస్ కాంపౌండు ఆకలిని పెంచుతుంది, జీర్ణ శక్తిని వృద్ధి చేస్తుంది, రక్తాన్ని శక్తివంతం చేస్తుంది, వృధాగా అయిన అవయవాలను తిరిగి పనిచేయడుస్తుంది.

వాటర్‌బరీస్ కాంపౌండు ఎర్ర లేబిలు

వార్నర్—లాంబర్ట్ ఫార్మాస్యుటికల్ కంపెనీ (మితబాధ్యతతో యు. ఎస్. ఎ. లో స్థాపించబడింది)